నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శుక్రవారం 3 జనవరి 2025 పేజీలు 8

## కొత్త ఏడాదిలో రెట్టింపు ఉత్సాహంతో పని చేద్దాం



8 లో...

# సదరం ధ్రువీకరణ పత్రాలు నిశితంగా పరిశీలించాలి

**జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో వైద్య,ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, సెర్ప్ సిఈవో వీరపాండ్యన్ ఆదేశాలు**

బాపట్ల, మేజర్‌న్యూస్: దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టి రూ.15 వేలు ఎన్టీఆర్ భరోసా పింఛను పొందుతున్న వారి ధ్రువీకరణ పత్రాలు నిశితంగా పరిశీలించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, సెర్ప్ సీఈవో వీరపాండ్యన్ తెలిపారు. రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి హాజరయ్యారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలతో అక్రమంగా పింఛన్లు పొందే వారిని తొలగించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని కృష్ణబాబు తెలిపారు. అందులో భాగంగా పరిశీలన చేపడుతున్నామన్నారు. ఇందుకోసం వైద్య బృందాలను నియమిస్తామన్నారు. సధరమ్ ద్వారా జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలన్నారు. పరిశీలనకు ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. విషయాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు.





నకిలీ ధ్రువీకరణ పత్రాలు, ట్యాంపరింగ్ వంటి వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేకంగా నియమించిన వైద్య బృందాలకు సహాయ సహకారాలు అందించడానికి సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లను నియమించాలన్నారు. వారి ద్వారా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి విచారించాలన్నారు. అనర్హులుంటే వారి వివరాలను సంబంధిత వైద్యాధికారులు తక్షణమే యాప్ లో నమోదు చేయాలన్నారు. వైద్యుల ధ్రువీకరణతో ధ్రువీకరణ పత్రాలు సైతం రద్దు అవుతాయన్నారు. సోమవారం నుంచి విచారణ ప్రక్రియ ప్రారంభించాలని, విచారణకు సంబంధించిన మార్గదర్శకాలు పంపుతామన్నారు. నూరు శాతం పరిశీలన, విచారణ ప్రక్రియ జరుగుతుందన్నారు. బృందాలను పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. దరఖాస్తులు చేసుకున్న మంచం పట్టిన వ్యాధిగ్రస్తుల దరఖాస్తుల విచారణకు అనుమతులివ్వాలని కలెక్టర్ జె.వెంకట మురళి ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం జిల్లా అధికారులతో స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. విచారణపై పలు సూచనలు చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 1,582 మంది దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టిన కేటగిరిలో రూ.15 వేలు చొప్పున ప్రతి నెలా పింఛన్ పొందుతున్నారని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు విచారణ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వైద్య బృందాల పరిశీలన కొరకు సూక్ష్మ ప్రణాళిక, రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్.విజయమ్మ, డిసిహెచ్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ శేషుబాబు, **మిగతా 8లో**





## మాగుంట, దామచర్లకు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ సుందర్‌ప్రసాద్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ కు కరవాది ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సుందర్ ప్రసాద్ పుష్ప గుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా ప్రభుత్వ వైద్యశాలలో న్యూఇయర్ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం డాక్టర్ సుందర్ ప్రసాద్‌కు వైద్య, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అందరి జీవితాల్లో కొత్త సంవత్సరం ఆనందం నింపాలని ఆకాంక్షించారు.

# సామాన్యుడికి అందుబాటులో ఇసుక

**కొప్పోలు రోడ్డులో ఇసుక పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వంలో ఇసుక సామాన్యుడికి అందని ద్రాక్షలా మారిందని, మన కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు నగరంలోని కొప్పోలు రోడ్డులో ప్రభుత్వ అధికారులు, కూటమి నేతలతో కలిసి ప్రభుత్వం లాటరీ విధానంలో కేటాయించిన ఫ్యూచర్ ట్రాన్స్ ఇసుక పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ నేటి నుంచి కేవలం లోడింగ్ ఛార్జీలు, రవాణా ఖర్చులతో మాత్రమే అందరికి ఇసుక లభ్యమవుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో సామాన్యుడికి





ఇసుక అందని ద్రాక్షగా చేసి అడ్డగోలు ప్రజల వద్ద నుంచి డబ్బులు దోచుకున్నారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఇసుకకు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయకుండా ఉచితంగానే అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ డిడి రాజశేఖర్, ఏడి వీరిష్, ట్రాన్స్‌పోర్ట్ డిప్యూటీ కమిషనర్ సుశీల, కమిషనర్ వెంకటేశ్వరావు, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్, ఫ్యూచర్ ట్రాన్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాకు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఒంగోలు జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించడం జరుగుతుంది. గురువారం నిర్వహించిన పరీక్షలలో 600 మంది అభ్యర్థులకు గాను 247 మంది అభ్యర్థులు బయోమెట్రిక్‌కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టులు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. గ్రౌండ్‌లో సీసీ



కెమెరాలు, డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. 247 అభ్యర్థులు గురువారం పాల్గొనగా, 188 మెయిన్స్‌కు అర్హత సాధించగా వివిధ పరీక్షలలో 59 మంది అర్హత పొందలేదని తెలియజేశారు.

## పాఠశాల అభివృద్ధికి యాజమాన్య కమిటీ కృషి చేయాలి




కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఎంవిరాజుపాలెం హైస్కూల్ లో మండల స్థాయి పాఠశాల యజమాన్య కమిటీలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో పాఠశాల యాజమాన్య కమిటీతో పాటు స్థానిక దాతలు కృషితో పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఎంఓ శ్రీనివాస్ రెడ్డి,ఎంఈఓలు మనోరంజని, విజ యశ్రీ, ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డి. టి వెంకట్ రాజు. వేణుమాధవ్,ప్రసాద్ ,ఈ పోలీసురావు, పరిశుద్ధ రావు, నాగరాజు ,వైవి నారాయణ ,ఆయా పాఠ శాలల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్‌లు పాల్గొన్నారు.

## ఈనెల 5న మెడికల్ క్యాంపు

రేపల్లే, మేజర్‌న్యూస్: బీపీ షుగర్ వ్యాధిగ్రస్తులకు జి.బి.ఆర్ ఫౌండేషన్ వారి సహకారంతో రెగ్యులర్ మెడికల్ క్యాంపును జనవరి 5వ తేదీన స్థానిక ఎంపీఏ హాల్లో నిర్వహిస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపులో పాల్గొని బీపీ షుగర్ పరీక్షలు చేయించుకున్న వారికి వారి రిపోర్టులు ఆధారంగా రెండు నెలలకు సరిపడా మందులను 200 రూపాయలకే అందజేయనున్నట్లు డాక్టర్ వసంతం తెలిపా రు ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు న్యూరో సర్జన్ డాక్టర్ జి గోపాలం శివన్నారాయణ, డాక్టర్ వెంకట మహేష్ కుమార్, డాక్టర్ బి వంశీకృష్ణారెడ్డి, వైద్య పరీక్షలు నిర్వహిస్తారని ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్ ప్రారంభిస్తారని తెలిపారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పాఠశాలలో ఉన్నటువంటి కమిటీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యా శాఖ అధికారులు ఆర్. శోభాచందు, శేషు గోపాలం, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం కమిటీ ఏర్పాటు నిర్వహణ బాధ్యతలు పాఠశాల అభివృద్ధి సామూహిక తనిఖీలు బాలల పరిరక్షణాలపై ఆర్ పి లు హరిబాబు, వినయ్ కుమార్, రాజ్యలక్ష్మి, మార్కు, హు స్సేన్, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిరాజ్ కనపడితే సమాచారం ఇవ్వండి
### - చెందోలు ఎస్సై స్వామి శ్రీనివాస్



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు మండలం నదిముల్లాయపాలెం గ్రామానికి చెందిన మహమ్మద్ సిరాజ్ ఇంటి నిర్మాణానికి అప్పులు చేసి తీర్చలేక డిసెంబర్ 30న కుటుంబాన్ని వదిలిపెట్టి వెళ్లినట్టు భార్య మహమ్మద్ పర్వీన చందోలు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై స్వామి శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. సిరాజ్ ను ఎవరైనా చూసి ఉంటే చందోలు పోలీస్ స్టేషన్ ఈ నెంబర్ 9440900871 కు సమాచారం ఇవ్వమని కోరారు.

## మాజీ మంత్రి రామంద్రయ్యను పరామర్శించిన ఎమ్మెల్సీ బొత్స



కనిగిరి, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పెద్ద అల్లుడు, రామచంద్రయ్య కుమారుడు చెన్నంశెట్టి విష్ణుస్వరూప్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. గురువారం మాజీ విద్యాశాఖ మంత్రి, వైసీపి శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్య నారాయణ కడపలోని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య నివాస గృహానికి వెళ్లారు. అక్కడ సి.రామ చంద్రయ్య, కదిరి బాబురావులను పరామర్శించారు.

# ఎంపీ తెన్నేటికి వినతిపత్రం అందించిన దివ్యాంగులు



బాపట్ల, మేజర్‌న్యూస్: అలింకో ఫౌండేషన్ వారితో క్యాంపులు ఏర్పాటు చేసి దివ్యాంగులకు ఉపకరణాలు అందించాలని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ కు బాపట్ల జిల్లా దివ్యాంగుల సమితి అర్జీ అందించారు. వారి అర్జీని స్వీకరించి మీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని ఫౌండేషన్ వారితో మరొకసారి సంప్రదించి ఉపకరణాలు అందించేందుకు నా వంతుగా కృషి చేస్తానని అన్నారు బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్. బాపట్ల పట్టణం వివేకానంద కాలనీ ఎంపీ క్యాంప్ కార్యాలయంలో బాపట్ల జిల్లా దివ్యాంగుల సమితి నాయకులు ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను కలిసి అర్జీ అందించారు.ఈ సందర్భంగా బాపట్ల జిల్లా దివ్యాంగుల సమితి నాయకుడు జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ బాపట్ల జిల్లా లో ఉన్న దివ్యాంగులు ఉపకరణాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి సంకకర్రలు, బ్యాటరీ వాహనాలు, వినికిడి యంత్రాలు, సెల్ ఫోన్లు, వీల్ చైర్లు, ట్రై సైకిళ్లు అలింకో ఫౌండేషన్ ద్వారా ఇప్పించాలని, దివ్యాంగుల కమిటీ భవనం 10 సెంట్లు స్థల కేటాయింపుకు చొరవ చూపాలని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్‌కు అర్జీ ఇవ్వగా సానుకూలంగా స్పందించి మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపామని అన్నారు. అర్జీ ఇచ్చిన వారిలో దివ్యాంగులు కంది వెంకటరెడ్డి, మౌలాలి, వీర్రాజు, గంట నాగమల్లేశ్వరరావు, దేవిరెడ్డి శ్రీనివాసరావు, జానీ భాష పాల్గొన్నారు.

# పెన్షన్లు పంపిణీలో అవకతవకలు జరిగితే కఠినచర్యలు



బాపట్ల, మేజర్‌న్యూస్: పింఛన్ల పంపిణీలో అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో వికలాంగుల పెన్షన్లు పంపిణీ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యద్దనపూడి మండలం పూనూరు గ్రామంలో వికలాంగుల పెన్షన్ ల పై జరిగిన సర్వేపై ఆరా తీశారు. జిల్లాలో 26 వేల మంది వికలాంగులు పింఛన్లు పొందుతున్నారని అన్నారు. ప్రతినెలా పింఛన్ల క్రింద 95 కోట్లు రూపాయలు ఖర్చవుతుంది తెలిపారు. పూనూరు గ్రామంలో జరిగిన సర్వే మాదిరిగా జిల్లా మొత్తం సర్వే జరిపితే సుమారు 18 శాతం పింఛన్లు తగ్గుతాయన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పై ఆరా తీశారు. పింఛన్ల పంపిణీ పై ఐ.వి.ఆర్.ఎస్ ద్వారా రాష్ట్ర మొత్తం మీద సమీక్ష నిర్వహించారన్నారు. జిల్లాలో పింఛన్ల పంపిణీలో అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని 13 శాతం మంది తెలిపారన్నారు. 9 శాతం మంది ఇంటి వద్ద పెన్షన్లు ఇవ్వడం లేదని 11 శాతం మంది పింఛన్ అందించిన అధికారి ప్రవర్తన బాగోలేదని తెలిపారన్నారు. మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు వారి మండలాలలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి అవినీతికి పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా కోఆర్డినేటర్, ఆసుపత్రుల సేవా అధికారి శేష కుమార్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధే లక్ష్యంగా మేనేజ్మెంట్ కమిటీల ఏర్పాటు



అద్దంకి, మేజర్‌న్యూస్: పాఠశాలల అభివృద్దే లక్ష్యంగా పాఠశాల మేనేజ్మెంట్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి గంగాధర్ అన్నారు. స్థానిక విద్యా వనరుల కేంద్రం నందు మండలస్థాయి లో స్కూల్ కమిటీ చైర్మన్లు మరియు ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సమావే శమునకు మండల విద్యాశాఖ అధికారి 2 బి సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గంగాధర్ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టంలో భాగంగా పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా పాఠశాల మేనేజ్మెంట్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, కావున ప్రధానో పాధ్యాయులందరూ ఎస్ఎంసి చైర్మన్లు మరియు సభ్యుల సహకారం తీసుకొని పాఠశాలలకు మంచి స్టార్ రేటింగ్ తీసు కురావాలన్నారు. ఎస్ఎంసి సభ్యులు పాఠశాల ఎన్రోల్మెంట్ పెరుగుదలలో ప్రధానోపాధ్యాయులకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో రిసోర్స్ పర్సన్స్ రాజా, హరినాథ్, రమణారెడ్డి, ఎస్ఎంసి సభ్యుల విధులు బాధ్యతలను పూర్తిస్థా యిలో వివరించారు. సమావేశంలో మండలం లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల ప్రధానో పాధ్యా యులు, ఎస్ఎంసి చైర్మన్లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ మహాసభలను జయప్రదం చేయాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఈనెల 5 వ తేదీ నుండి 8వ తేదీ వరకు కాకినాడలో జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జే. వినయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్యలు తెలియజేశారు. గురువారం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య ఆసియా సాధన లక్ష్యంగా ఏర్పడిన యుటిఎఫ్ విద్యారంగ వికాసము ఉపాధ్యాయ సంక్షేమం తద్వారా సమాజ అభివృద్ధికి కృషి చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నట్లు వారి తెలిపారు ఈ సందర్భంగా కరపత్రాలన విడుదల చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధక్షుడు వై .శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎం డి హుస్సేన్, సంఘనాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుడికి నివాళులర్పించిన తాండ్ర



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం కొండుబోట్లపాలెం గ్రామంలో ఆకాల మరణం చెందిన మాజీ సైనికుడు జాలాది జోషి బాబు పార్థివదేహం పై మువ్వన్నెల జెండా కప్పి, పూల మాలలు తో ఘనమైన నివాళులు అర్పించి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేసి అన్ని విషయాలలో అండగా ఉంటాము అని భరోసా ఇచ్చిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. నివాళులు అర్పించిన వారిలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ట్రెజరర్ పువ్వాడ యల్ల మంద, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, ఎమినెనీ చిన తిరుపతి రావు, అబ్దుల్ రజాక్, సిహెచ్. వి. కృష్ణా రావు, బక్కా రామకృష్ణా రెడ్డి, డి వెంకటేశ్వర్లు, బాలా వెంకట కృష్ణా రెడ్డి, కే ఆంజనేయులు, షేక్ నిజాముద్దీన్, పీటా సారథి, బొలగాని శ్రీనివాసరావు, ధర్మా రెడ్డి, ఉమ్మారెడ్డి కృష్ణా మొదలగు మాజీ సైనికులు, గ్రామ పెద్దలు, జాలాది శ్రీనివాసరావు, మార్పు అనంద్, యారం ఆనందరావు సహా గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధనుర్మాస ఉత్సవాల్లో 18వ రోజు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలు రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణీ సమేత పాండురంగ స్వామి వారి దేవాలయ ప్రాంగణము నందు ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ అర్చకులు రొంపిచర్ల కేశవా చార్యులు ఆధ్వర్యంలో 18వ రోజు అమ్మ వారి 18వ పాశురం పడించడం జరిగింది. అనంతరం అమ్మవారికి మహర్నివేదన సమర్పణ నీరాజనం మంత్రపుష్పాలు విచ్చేసినటువంటి భక్తులకి తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమం నిర్వహించారు.

## యాచకులకు దుస్తులు అందజేసిన రజని



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ధనుర్మాసం సందర్భంగా సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం గుడి వద్ద ఉన్న యాచకులకు వస్త్ర దానం చేసి పండ్లు వితరణ చేసిన విశ్వహిందూ పరిషత్ మహిళా సత్సంగ్ సభ్యురాలు బండ్రెడ్డి రజని.

## అందరి సహకారంతో గ్రామాలభివృద్ధి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామస్తులు , పంచాయతీ సిబ్బంది పరస్పరం సహకరించుకుని పని చేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు అన్నారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ గ్రామంలో అద్భుతమైన సచివాలయం వ్యవస్థ ఉందని సేవలన్నీ మన గ్రామ ముంగి ట్లోనే అందుతు న్నాయన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు మాడా శ్రీనివా సరావు, టిడిపి ఇన్చార్జి మునిపల్లె చిన్న, పంచాయతీ వార్డు మెంబర్ తాండ్ర పద్మావతి, బీసాబతుని నాగంజనే యు లు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నా రు.

## ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజును వారి కార్యాలయంలో కలసి పుష్పగుచ్ఛంను కర్లపాలెం మాజీ జడ్పీటీసీ సభ్యులు గుంపుల కన్నయ్య,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ భాష లు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నరేంద్రవర్మరాజు భవిషత్ లో మరిన్ని పదవులు అలంకరించాలని ఆశిస్తున్నట్లు తెలియజేశారు.

# సైన్సు పట్ల మక్కువ పెంచేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు




పంగులూరు, మేజర్ న్యూస్: విద్యార్థులకు సైన్సు పట్ల ఆసక్తి పెంపొందించడానికి. విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని మండల విద్యాశాఖ అధికారులు నాగభూషణం, వీరాంజనేయులు అన్నారు. మండలంలోని కొండ మంజులూరులోని ఎస్సార్ జె ఆర్ వై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ. వీరాంజనేయులు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల,ప్రాథమికోన్నత పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన పోటీలలో విద్యార్థులు - వ్యక్తిగత విభాగంలో జె పంగులూరు జడ్పీ హైస్కూల్ కి చెందిన షేక్ సాజిదా, కొండ మంజూలూరు. జడ్పీ హైస్కూల్ కి చెందిన కప్పెర జాన్ బాబు లు ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించారు. .విద్యార్థులు -సమూహ విభాగంలో బూదవాడ జడ్పీ హైస్కూల్‌కు చెందిన సిరి చందన ,సుహేన లు కొండ మంజులూరు జడ్పీ హైస్కూల్ కు చెందిన వెంకట పావని , బాలాంజలి లు ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించారు.ఉపాధ్యాయ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూదవాడకు చెందిన ఐ.చంద్రశేఖర రావు, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కోటపాడుకు చెందిన శ్రీనివాసరావులు ప్రథమ ద్వితీయ స్థానాలను పొందినట్లుగా మండల విద్యాశాఖ అధికారులు నాగభూషణం, వీరాంజనేయులు తెలిపారు .అన్ని విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు , ఉపాధ్యాయులు మూడో తేదీన బాపట్ల జిల్లా స్థాయిలో జరిగే విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో వారి ప్రదర్శనను ప్రదర్శించవలసి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంఐ అనిత, అజిత్ కుమార్ చారిట బుల్ ట్రస్ట్ వడవల్లి వీరనారాయణ పలు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## టిడిపి నేత మన్నేపల్లి శ్రీనివాసులును పరామర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు మంగళవారం తీవ్ర అస్వస్థతకు గురై ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గురువారం ఒంగోలు వెళ్లి మన్నేపల్లి శ్రీనివాసులును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా కనిగిరి మాజీ శాసన సభ్యులు కదిరి బాబురావు ఒంగోలు హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న మన్నేపల్లి శ్రీనివాసులుకు ఫోన్ చేసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని ధైర్యంగా జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ల సూచనలు పాటించాలని సూచించారు. మన్నేపల్లి శ్రీనివాసులును పరమార్శించిన వారిలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి వెంట సొసైటీ మాజీచైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి, పోకల మాలకొండయ్య, మన్నేపల్లి మహేంద్ర, బోయిన మాలకొండయ్య ఉన్నారు.

# హోం మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను భర్తరఫ్ చేయాలని ప్రజా సంఘాలు నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షుడు గాలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్లమెంట్లో అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్ అనడం ఫ్యాషన్ అయిందని దాని బదులు భగవాన్ అని 100 సార్లు అంటే పుణ్య లోకాలకు వెళ్తారంటూచేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం, భారత రాజ్యాంగాన్ని రాసి ఎన్నికలు వ్యవస్థను తెస్తేనే నీవు ఎంపీ మంత్రి వయ్యావని గుర్తుంచుకోవాలన్నారు. మానవజాతి ఉన్నంతవరకు అంబేద్కర్ పేరు ఉంటుందని అధికారం పోతే అమిత్ షా పేరు ఎక్కడో గుర్తు పెట్టుకోవాలన్నారు. ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అక్కారావు, గాంధీ, రమేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగమూరు, కామేపల్లివారిపాలెం, గ్రామాల్లోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగమూరు కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది విద్యార్థిని, విద్యార్థులకు, నోట్ పుస్తకాలు, పెన్నులు, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. మంగమూరు మెయిను, అంబేద్కర్ నగర్, ఆది ఆంధ్ర కాలనీ, కామేపల్లివారిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వర్ రెడ్డి, సిహెచ్ నరసింహారావు, వి.రంగారావు, రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ




కంభం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంభం సూర్య రిపోర్టర్ షేక్ సుభాని ఆధ్వర్యంలో స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐ కె.మల్లికార్జున ఎస్సై నరసింహారావు చేతుల మీదుగా సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు. కంభం సీఐ, ఎస్ఐలు సూర్య దినపత్రిక ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలతో మమేకమై నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ సమాజానికి ఎంతో తోడ్పడందీ అని పోలీస్ శాఖ వారు సూర్య దినపత్రిక మంచి గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గం సూర్య పేపర్ ఇంచార్జ్ మాదా రమణ, కంభం ఎస్సై నరసింహారావు, వివిధ దినపత్రిక, టీవీ ఛానల్ రిపోర్టర్లు పాల్గొన్నారు.

## ఎంపీ మాగుంటకి నూతన సంవత్సర శుభాకాంక్షలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండల మైనార్టీ, బిసి నాయకులు, ఎంపీ కార్యాలయంలో ఎంపీ మాగుంట శ్రీని వాసరెడ్డి కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ, బిసి నాయకులు ఎస్.కె. మంజూరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు గుర్రాల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## 5, 6 తేదీల్లో ఏకసభ్య కమీషన్ పర్యటన

కొండేపి, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ మీద రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా ప్రకాశం జిల్లా పర్యటన జనవరి 5, 6 తేదీల్లో వుంటుంది. కొండేపి తాశీల్ధార్ మురళీ తెలియజేశారు. ఈనెల 6వ తేదీ ఒంగోలు ప్రకాశం భవన్‌లోని పిజిఆర్‌యస్ హాల్లో, ఉదయం 10గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు ఎస్సీ ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరిస్తారు జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని దండోరా ద్వారా ప్రతి గ్రామంలోని ఎస్సీ కాలనీల్లో ప్రచారం చేయాలని వీఆర్వోలకి ఆయన గురువారం నాడు ఆదేశాలు జారీ చేశారు.

## శ్రీ వినాయక, ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నాటిన కదంబం చెట్టు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన జువిళ్ళువారి బావి వినాయక ఆంజనేయ స్వామి ఆవరణం శర్మ వీధిలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి అభిబ్ ఖాన్ ఆర్థిక సహాయంతో కదంబం చెట్టు నాటడం జరిగింది. వారు మాట్లాడుతూ దేవాలయం ఆవరణలో కదంభం చెట్టు ఉండడం మంచిదన్నారు. కదంభం చెట్టు ఉన్న చోట పిడుగులు పడవని వేదాలు చెప్తున్నాయన్నారు. గతంలో దేవాలయలు కేంద్రాలుగా చేసుకొని భజనలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామానికి సంబంధించి అన్ని కార్యక్రమాలు జరిగేవన్నారు. అందుకే శాస్త్ర బద్ధంగా పంచవటి చెట్లు గ్రామాల్లో నాటేవారన్నారు. కాలుష్యాన్ని నివారిస్తూ ప్రకృతిని కాపాడుకుంటూ దేవాలయాల దగ్గర కూర్చుంటే మానవత్వంతో మంచిఆలోచనతో సద్బుద్ధితో ప్రజలు ఉండేవారన్నారు. ఆంజనేయస్వామి వినాయక స్వామి అభివృద్ధి కమిటి యువత సేవా సహాయంతో నాటారు. ఈ కార్యక్రమంలో నీలోజీ సురభయ్యా, మీసాల వెంకటేశ్వర్లు, అద్దంకి మల్లికార్జున, పల్లె పుల్లారెడ్డి దూదేకుల పీరావలి, చుండి శీను, పలుకూరి శివ నారాయణ, రాంబాబు చిన్నారులు పాల్గొన్నారు.

## యాదవ అన్నదాన సేవా సంస్థ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : శ్రీకృష్ణ యాదవ అన్నదాన సేవా సంస్థ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం శ్రీకృష్ణ యాదవ అన్నదాన సేవా సంస్థ కమిటీ అధ్యక్షులు ఎన్నిక హరికుమార్ యాదవ్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వెలిగొండ వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలోని శ్రీకృష్ణ యాదవ అన్నదాన సత్రం ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అన్నదాన సత్ర కమిటీ సభ్యులు ఎన్ వెంకటేశ్వర్లు ఏర్ల బాల వెంకటేశ్వర్లు నంబూల లక్ష్మయ్య పిన్నెక కొండయ్య పిన్నెక చక్రపాణి ఎన్నిక నాగేశ్వరరావు గుమ్మ కాశయ్య నంబల వెంకటేశ్వర్లు రాజు పాల్గొన్నారు.

## అరవింద, రత్నకుమార్‌లకు సన్మానం

పామూరు, మేజర్‌న్యూస్ : పట్టణ మేజర్ పంచాయతీ కార్యదర్శి జీవి అరవింద, జూనియర్ అసిస్టెంట్ రత్న కుమార్‌లను పంచాయతీ కార్మికులు ఘనంగా సన్మానించారు. టిడిపి నాయకులు ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు శేషం మోషే ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పంచాయతీ కార్యాలయం ఆవరణంలో వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాచూరి ప్రకాశం, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## నేడు ఎస్ఎంసి సభ్యులకు శిక్షణ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఈ నెల 3వ తేది శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ గిద్దలూరు నందు ఉదయం 9 గంటలకు ఎస్ఎంసి సభ్యుల శిక్షణ కార్యక్రమం కలదు. ఈ కార్యక్రమానికి ప్రతి పాఠశాల నుండి ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ తప్పక హాజరు కావాలన్నారు. అందరు ప్రధానోపాధ్యాయులు తప్పకుండా మీ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్‌ను తీసుకోని రావాలని మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ 1, ఎమ్ఈఓ2 ఒక ప్రకటనలో తెలియచేశారు.


**ONGOLE MUNICIPAL CORPORATION**

**E-Procurement Tender Notice No. - 299 to 313/2024-25, Dt. 02-01-2025**

| | | 299 to 304/2024-25 | 305 to 313/2024-25 |
|---|---|---|---|
| 1. | Number of Works | 6 | 9 |
| 2. | Total value of works | Rs. 37.81 Lakhs | Rs. 80.98 Lakhs |
| 3. | Download Start Time | 03.01.2025 @4.00 PM | 03.01.2025 @ 4.00 PM |
| 4. | Download End Time | 07.01.2025 @ 4.00 PM | 10.01.2025 @ 4.00 PM |

For Details "www.apeprocurement.gov.in, Ph. : 98499 06599

Executive Engineer,
Ongole Municipal Corporation.

# ముఖ్యమంత్రి చంద్రబాబుతో మండల నేతలు

పామూరు, మేజర్‌న్యూస్: నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పామూరు మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన సర్పంచ్ దారపనేని కొండబాబు, తనయుడు దారపనేని కుశాంత్ కలిశారు. ఏం చదువుతున్నావ్ సార్ ఎనిమిదవ తరగతి చదువుతున్నాను. ఎక్కడ చదువుతున్నావ్ విజయవాడలోని మొగలి రాజపురంలోని నారాయణ సిటిలో చదువుతున్నాను అని చెప్పారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని


సర్పంచ్ దారపనేని కొండబాబు కుమారుడికి సీఎం నారా చంద్రబాబునాయుడు భుజం తట్టి చెప్పారు.

# అమ్మవారిని దర్శించుకున్న గాయకుడు నాగూర్‌సాహెబ్ (మనో)

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన చందోలు బగళాముఖి అమ్మవారి దేవస్థానానికి ప్రఖ్యాత నేపథ్య గాయకుడు, డబ్బింగ్ కళాకారుడు, సంగీత దర్శకుడు నాగర్ సాహెబ్ అలియస్ మనో సతి సమేతంగా ఆలయానికి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ కార్య నిర్వహణ అధికారి డాక్టర్ ఘంటసాల వారికి వేద ఆశీర్వచనం జరిపించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. భక్తుల కోరిక మేరకు సింగర్ మనో అమ్మవారి యొక్క స్తోత్రాన్ని భక్తిశ్రద్ధలతో ఆలపించారని కార్యనిర్వహణాధికారి జి నరసింహమూర్తి తెలిపారు.



# సీఎంను కలసిన సర్పంచ్ దారపనేని కొండబాబు

పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిశారు. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. పామూరు పట్టణంలోని విరాట్ నగర్ నుండి తూర్పుకోడిగుడ్లపాడు మీదుగా జంగాలపల్లి వరకు ఉన్న తారు రోడ్డు మరమ్మతులకు గురైందని నూతన తారు రోడ్డు నిర్మించేందుకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరి వినతిపత్రం అందజేశారు. తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు సహకారంతో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరవతో పంచాయితీ రాజ్ అధికారుల చేత రోడ్డు



నిర్మాణానికి ఎస్టిమేషన్ వేయించడం జరిగిందని రోడ్డు నిర్మాణానికి సహకరించాలని ముఖ్యమంత్రిని కొండబాబు కోరారు. స్పందించిన సీఎం సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చినట్లు తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు తెలిపారు.

# బూచేపల్లికి నేతలు శుభాకాంక్షలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్:దర్శి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి మండల వైసీపీ శ్రేణులు నూతన సంవత్సర సం క్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ పోశం మధుసూ దన్ రెడ్డి, గువ్వల శ్రీనివాస్ రెడ్డి, గొల్లపాటి మోషే, సంగు కొండారెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



# నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయంలో మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం నేటి దినపత్రిక సూర్య 2025 క్యాలెండరును తహసిల్దార్ సృజన కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జ్యోతి, స్థానిక పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ శివరామయ్యలు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సూర్య దినపత్రిక రెండు తెలుగు రాష్ట్రాల్లో సూర్యునితోపాటు పాఠకుల ముంగిటిలోకి ఉదయాన్నే వచ్చి సమాజంలో జరిగే అన్ని వార్తలను ధైర్యంగా ప్రచురించే దినపత్రిక అయి ఉండి పాఠకుల మన్ననలు పొందుతున్నది అని అన్నారు. దినపత్రికలు



ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండి అభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమం లో మద్దిపాడు మండల సూర్య రిపోర్టర్ కొణిజేటి గురు బాబు, వారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కని గిరి నియోజకవర్గంలోని పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.



# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు శ్రీస్వామి వివేకానంద అసోసియేషన్ ఆఫ్ ఫ్రెండ్స్ సంఘం ఆధ్వర్యంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య చేతుల మీదగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ వివేకానంద ఫ్రెండ్స్ సంస్థ ద్వారా సమాజానికి వివిధ సేవలు చేయడం అభినయమని ప్రశంసించారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి, ఏపీ బీజేపీ ఓబీసీ నాయకులు నాసిక శివాజీ, కోశాధికారి పింజల శైలజ, దేవాంగపురి సీనియర్



టిడిపి నాయకులు సిద్ది బుచ్చేశ్వరరావు, దున్నా శేషలక్ష్మి, చిన్నారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పృథ్వి లలిత మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కె.మార్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

కొమరోలు, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు సమీపంలో ఏర్పాటుచేసిన కె.మార్ట్‌ను స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్ట్ నిర్వాహకులు పిడతల రాజశేఖర్ రెడ్డి రాజా భరత్ కుమార్ రెడ్డి లను అభినందించడం జరిగింది. మారుమూల ప్రాంతమైన కొమరోలు లాంటి గ్రామాలలో ఇటువంటి మాటలను ఏర్పాటు చేసి సరసమైన ధరలకు వినియోగదారులకు వస్తువులను అందుబాటులోకి తీసుకురావడం అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల



సంజీవరెడ్డి,మధుసుదనరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, అబ్దుల్ ఖాదర్, వెంకట్రామిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, జ్యోతి రెడ్డి, రాజగోపాల్, ఆయా గ్రామాల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ మధ్యాహ్నం భోజన పథకం అమలు చేస్తున్నట్లు ఉన్నత విద్యాశాఖ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంపై రాజధాని అమరావతి నుంచి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈనెల నాలుగో తేదీ నుంచి మధ్యాహ్న భోజనం వండి పెడతామని శశిధర్ చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలను బలోపేతం చేసే దిశగా ఈ నిర్ణయం తీసుకుందన్నారు. పాఠశాలల్లో మాదిరిగానే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడానికి సన్నాహాలు చేస్తుందన్నారు. పక్కాగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు నాణ్యమైన



భోజనం అందించాలన్నారు. జూనియర్ కళాశాలలకు సమీపంలోని పాఠశాలల్లోనే మెనూ ప్రకారం వండించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ప్రారంభ కార్యక్రమా నికి రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు వారి వారి నియో జకవర్గాలలో హాజరవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో సమర్థంగా నిర్వహించాలని ఆయన సూచించారు. జూనియర్ కళాశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్నం భోజనాన్ని ప్రభుత్వం అంది ంచనుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పి ఎర్రయ్య, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ ఎం నాగిరెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్, తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాన్‌కు చెందిన సైబర్ నేరగాళ్లు అరెస్ట్: ఎస్పీ తుషార్

బాపట్ల మేజర్ న్యూస్: డిజిటల్ అరెస్ట్ అనేది లేదు భయభ్రాంతులకు గురై నమ్మి మోసపోవద్దు సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే 1930కు కాల్ చేయండి మీకు సహాయం చేసేందుకు బాపట్ల జిల్లా టెక్నికల్ బృందం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది అన్నారు బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి. బాపట్ల పట్టణం ఎస్పీ కార్యాలయం నందు ఇటీవల చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల వేటపాలెం గ్రామానికి చెందిన గొంది శ్రీ లక్ష్మీ వరప్రసాదరావు రిటైర్డ్ ప్రొఫెసర్ ను సోషల్ మీడియా ద్వారా సిబిఐ ఆఫీసర్ అని చెప్పి అతనిపై మనీ లాండరింగ్ కేసు నమోదు అయిందని బెదిరించి కేసు నుండి బయట పడాలంటే డబ్బులు ఖర్చు అవుతాయని బెదిరించి మోసపూరితంగా 74 లక్షలు వేయించుకొని మోసం చేశారని చుండూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు అందిందని తెలిపారు. వరుసగా జరుగుతున్న డిజిటల్ తరహా సైబర్ నేరాలను దృష్టిలో ఉంచుకొని చుండూరు కేసులు సవాలుగా తీసుకున్న బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి కేసు చేతనకు బాపట్ల ఐటీ కోర్ ఎస్సై నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో టెక్నికల్ బృందం ఇచ్చిన సమాచారం మేరకు చుండూరు సిఐ నేతృత్వంలో ఒక బృందం రాజస్థాన్ రాష్ట్రానికి, ఆర్ఐ శ్రీకాంత్ నేతృత్వంలో మరొక బృందం ముంబైకి వెళ్లారు. రాజస్థాన్ వెళ్లిన బృందం హేత్రి రమేష్ ను పట్టుకొని అతని వద్ద రెండు లక్షలు అలాగే ఏ4 శ్రావణ్ కుమార్ ని పట్టుకొని అతని వద్ద ఐదు లక్షలు రికవరీ చేశారు. ఆ క్రమంలో సదురు ముద్దాయిలే అకౌంట్లోను చెక్



చేయగా వారు దేశంలోని ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర ఒరిస్సా వెస్ట్ బెంగాల్ గుజరాత్ తెలంగాణ రాజస్థాన్ మొత్తం ఎనిమిది రాష్ట్రాల్లో పనిని స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలు పాల్పడినట్టు తెలిసింది అన్నారు. వీరులో ఏ3 ఆర్ కేసుల్లో 15 లక్షలు అలాగే ఏ4 మొత్తంగా 7 కేసుల్లో 35 లక్షలు తమ అకౌంట్ కు డబ్బులు వేయించుకున్నట్లు గుర్తించామని అన్నారు. చుండూరు కేసు కు సంబంధించి ఏడు లక్షల నగదును బదిలీ జరగక ఆ కేసు కు సంబంధించి ఏడు లక్షలు రికవరీ చేయడం జరిగిందని అదేవిధంగా రెండో బృందం మహారాష్ట్రలో సైబర్ ముద్దాయిల కోసం గాలిస్తున్నారని తెలిపారు. చుండూరు కేసులో డబ్బులు బదిలీ అయిన నిందితుల 5 ఖాతాలను విచారణలో భాగంగా ఎన్సిఆర్పి పోర్టల్లో పరిశీలించినప్పుడు వీరిపైన 18 రాష్ట్రాల్లోని 39 జిల్లాల్లో 43 పోలీస్ స్టేషన్ లో సుమారు 10 కోట్ల రూపాయలు మోసం చేసినట్లు కేసులు కనుబడ్డాయని నిందితుల ఐదు ఖాతాల్లో సుమారు 12 కోట్ల 30 లక్షల రూపాయలు నగదు బదిలీ జరిగినట్టు గుర్తించామని తెలిపారు.

# ఢిల్లీలో అట్టహాసంగా తొలి ఖోఖో ప్రపంచకప్ వేడుక

**రాష్ట్ర ఖోఖో సంఘ చైర్మన్ గరటయ్య**

**ఖోఖో ప్రపంచ కప్ పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి**

పంగులూరు, మేజర్‌న్యూస్: భారత్ వేదికగా జనవరి 13-19వ తేదీల మధ్య ఖోఖో ప్రపంచ కప్ జరగనుందని అద్దంకి మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్య అన్నారు. ఖో ఖో ప్రపంచకప్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఖోఖో ప్రపంచకప్ పోస్టర్ను సచివాలయంలోని రవాణా, యువజన, క్రీడాలశాఖ మంత్రి మంత్రి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దేశ



రాజధానిలో ప్రపంచ కప్ నిర్వహిస్తుండటాన్ని మంత్రి ప్రశంసించారు. గ్రామీణ క్రీడ అయిన ఖో ఖో ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తుండటం చూసి ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. అనంతరం బాచిన చెంచు గరటయ్య మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే ఖో ఖో ప్రపంచ కప్‌లో టోర్నమెంట్‌లో 21 పురుషుల, 20 మహిళల జట్లు పోటీపడతాయని, మొత్తం 24 దేశాల జట్లు టోర్నమెంట్ కోసం భారత్‌కు వస్తున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖో ఖో అభిమానులకు ఈ ఆటలోని అనుభవాన్ని ఈ టోర్నమెంట్ అందించనుందని తెలిపారు.

ఆటగాళ్లందరికీ సమాన అవకాశాలను అందించడంపై దృష్టి సారిస్తోందని అందుకే, పురుషులు, మహిళలు ఇద్దరికీ సమాన వేదికను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖో ఖో సంఘ కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి, రిఫరే బోర్డు కన్వీనర్ ఎంఎంఎస్ ప్రసాదు పాల్గొన్నారు.

## ‘బంగారు బాల్యం’పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ‘బంగారు బాల్యం’ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశించారు. బంగారు బాల్యం కార్యక్రమంపై జిల్లా అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నీ శాఖాధికారులు సమన్వయంతో పని చేసి పిల్లల పట్ల ముందు ఉండాలని సూచించారు. మండల లెవల్‌లో అలాగే ప్రతీ స్కూల్లో నోడల్ అధికారిని నియమించాలన్నారు. 15 టు 18 సంవత్సరాల స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లలను తిరిగి స్కూల్లో తిరిగి చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఐసిడిఎస్, స్కూల్ ఎడ్యుగేషన్ డిపార్ట్‌మెంట్ సమన్వయంతో పని చేయాలని సూచించారు. అంగన్‌వాడి పిల్లలకు ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి సుజన్, డిఎంహెచ్‌వో, డిపివో, డిసిపివో, మెప్మా పిడి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మంత్రులను కలసిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ని, తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్‌ని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ని, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ని, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని, రోడ్లు రవాణా శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని, ఏపి మారిటం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యని, పొన్నూరు శాసనసభ్యులు నరేంద్రని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య తెలియచేశారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తహసీల్దార్ చిరంజీవి, సిబ్బంది

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఒంగోలులోని ప్రకాశం భవనంలో కలెక్టర్ తమీమ్ అన్సారియాను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు మార్కాపురం తహశీల్దార్ చిరంజీవి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, సిబ్బంది తెలియచేశారు.



## వైసిపి ప్రభుత్వమే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించింది: ఎమ్మెల్యే కందుల

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: గత వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం బ్రష్టు పట్టిందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. గార్లదిన్నె సచివాలయ ఆవరణలో తహసిల్దార్ ఏ. సురేష్ అధ్యక్షతన జరిగిన గ్రామ రెవిన్యూ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వైసిపి నాయకులు అక్రమంగా భూముల ఆన్లైన్ల తొలగించడం , రెడ్ మార్కులను పెట్టించడం, ఒకరి పొలాలను ఒకరికి ఆన్లైన్లో చేయడం తదితర తప్పులన్నీ చేసి రెవెన్యూ వ్యవస్థను బ్రష్టు పట్టించారని విమర్శించారు. ఇప్పుడు ఆ తప్పులను సరి చేయడానికి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని, సాధ్యమైనంత వరకు ప్రతి అర్జీని పరిష్కరిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రతినెల ఒకటో తారీకున ఉద్యోగస్తులకు జీతాలు, ఒకటో తారీకు ముందుగానే పింఛన్లు ఇస్తున్నారని గుర్తు చేశారు.



మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టు పూర్తయిందని కలరింగ్ ఇచ్చి ఉత్తుత్తి శిలా పలాకం వేసి ఈ ప్రాంత ప్రజల చెవుల్లో క్యాబేజీ పూలు పెట్టారన్నారు.ఇప్పటినుండి ప్రతి క్షణం కష్టపడినా ప్రాజెక్టు పూర్తికి రెండేళ్లు పడుతుందని పేర్కొన్నారు. ఎలాగైనా రెండేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని అన్నారు. మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధించి మార్కాపురం చుట్టుపక్కల ప్రాంతాల భూముల రేట్లు పెరిగి రైతులు కళ్ళల్లో ఆనందం చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేష్, ఎంపీడీవో డి ఈశ్వరమ్మ, ఈఓఆర్‌డి శ్రీదేవి, సర్వేయర్ రాజశేఖర్, రెవిన్యూ అధికారులు, సచివాల సిబ్బంది, టిడిపి మండల కన్వీనర్ మోరబోయిన బాబురావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, మాజీ మండల కన్వీనర్లు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహారావు, వి వెంకట రామిరెడ్డి, వెలుగొండ ఆలయ మాజీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, నాయకులు జవ్వాజి భాషాపతి నాయుడు, నాగిరెడ్డి భీమాంజనేయరెడ్డి, ఏదుబాటి వెంకటనారాయణ, దేవి రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఎం.చెన్నారెడ్డి, పరిటాల సుబ్బయ్య, కృష్ణారెడ్డి, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్, బీసీ సెల్ నాయకులు అంకాల రోశయ్య, ముప్వ కాటమరాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు. భూ సమస్యలతో పాటు, గృహాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని అధిక సంఖ్యలో అర్జీలు అందజేశారు.

## వృద్ధ దంపతుల పోషణ నా బాధ్యత: మక్కెన థామస్

**ప్రతీ నెల నిత్యావసరాలు, మందులు అందజేస్తా**

**వృద్ధ దంపతులకు ఎంఎంఆర్ ఫౌండేషన్ నిత్యవసర సరుకులు, దుప్పట్లు అందజేత**

ఒంగోలు, మేజర్‌న్యూస్: వృద్ధ్యాపంలో జీవనమే కష్టతరంగా మారిన ఓవృద్ధ దంపతులకు ఎంఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ మక్కెన థామస్ అండగా నిలిచారు. వారి పోషణ బాధ్యతను పూర్తిగా ఆయన తీసుకున్నారు. ప్రతీ నెల వారు జీవించడానికి అవసరపడే నిత్యవసర సరుకులు అందించేందుకు ముందుకు వచ్చారు. అందులో భాగంగా గురువారం ఆ దంపతులకు నెలకు సరిపడే నిత్యవసర సరుకులతో పాటు



దుప్పట్లను అందజేశారు. వివరాల్లోకి వెళితే ఒంగోలు మండల పరిధిలోని వెంగముక్కల పాలెం ఎస్సీ కాలనీలోని ఓ వృద్ధ దంపతుల దీన స్థితిని తెలుసుకున్న ఎంఎంఆర్ ఫౌండేషన్ అండగా నిలిచేందుకు ముందుకు వచ్చింది. గతంలో వారి ఇంటికి వెళ్లి ఆ వృద్ధ దంపతుల స్థితిగతులను తెలుసుకున్నారు. వెంటనే నిత్యవసర సరుకులను అందజేశారు. అదే విధంగా ప్రస్తుతం గురువారం మళ్లీ మరో సారి వారికి వెళ్లి నిత్యవసరాలతో పాటు దుప్పట్లను వారికి అందించారు. వారి ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉండటాన్ని చూసి చలించిన మక్కెన థామస్ ఆ వృద్ధ దంపతులకు అభయం ఇచ్చారు. ప్రతీ నెల కుటుంబ పోషణకు తాను ఉచితంగా నిత్యవసర సరుకులు అందిస్తానని వారికి భరోసాను ఇచ్చారు. దీంతో మక్కెన థామస్ దాతృత్వానికి దంపతులు చలించి పోయారు. కంట కన్నీరు పెట్టుకొని చేతులెత్తి దండం పెట్టారు. మీలాంటి సేవామూర్తులు ఉండబట్టే ఏ ఆదారం లేని మాలాంటి వృద్ధులకు చేయూతను అందిస్తున్నారని మక్కెన థామస్‌కు కళ్ళ నిండా కన్నీళ్ళతో ఆ వృద్ధ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శ్రీలేఖ స్టూడియో అజయ్ ఉన్నారు.

## ప్రతి బుధవారం ఆక్వా షాపులను తనిఖీలు చేపట్టాలి

**జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆక్వా షాపులను ప్రతీ బుధవారం క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ సూచించారు. గురువారం ప్రకాశం భవనంలోని సమావేశ మందిరంలో ఆక్వా రైతులు వినియోగించే రసాయనాలు, యాంటి బయటిక్స్ నివారించే క్రమంలో మత్స్యశాఖ జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి పలు విషయాలు సూచించారు. ఆక్వా షాపులను ప్రతీ బుధవారం తప్పకుండా టాస్క్ ఫోర్సు కమిటీ సభ్యులతో తనిఖీ చేసే కార్యక్రమం, ప్రతీ శనివారం ఆక్వా రైతులు వినియోగించే రసాయనాలు, నిషేధిత యాంటీబయటిక్స్ వినియోగంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఆక్వా రంగంలోని ఆహార



ఉత్పత్తులను ఎగుమతి చేసే క్రమంలో నిషేధిత యాంటిబయటిక్స్ సమస్యలు లేకుండా తగిన జాగ్రత్తలు సూచనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని జరిమానాలు విధించి క్రమబద్ధీకరించవల్సిందిగా కమిటీ సభ్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఆవుల చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంకు కావూరి గోపి నూతన సంవత్సర శుభాకాంక్షలు

మార్టూరు,మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగు యువత నాయకులు కావూరి గోపి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఆర్టీసి డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న ఎమ్.మహేశ్వరి ప్రయాణికురాలు బస్సులో పోగొట్టుకున్న పర్సును తిరిగి ఇచ్చి నిజాయితీ చాటుకుంది. పామూరు నుంచి కనిగిరికి వెళ్లే బస్సులో 9500 రూపాయలతో కూడిన పర్సును మహిళ మరిచిపోయి బస్సు దిగి వెళ్ళిపోయింది. గమనించిన మహిళా కండక్టర్ ఆ పర్సును ఆర్టీసి సమాచార కేంద్రంలో అందజేసింది. ప్రయాణికురాలు తిరిగొచ్చి కంట్రోల్ రూమ్‌ను సంప్రదించగా డిపో మేనేజర్ నయానా బేగం, హెడ్ కానిస్టేబుల్ కొండయ్యలు పర్సును ఆమెకు అందజేశారు. నిజాయితీతో ప్రయాణికురాలు పర్సును అందజేసిన కండక్టర్ మహేశ్వరిని అభినందించారు.

## శబరిమల బయలుదేరిన అయ్యప్ప బృందం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం కనిగిరి నియోజకవర్గ ప్రాంతానికి చెంది హైదరాబాద్ ఉప్పుగూడ ప్రాంతంలో నివాసం ఉంటున్న పలువురు అయ్యప్ప భక్తులు మండలంలోని శీలంవారిపల్లె గ్రామానికి చెందిన మామిడేల అశోక్ మిత్రబృందం స్థానిక అయ్యప్పస్వామి దేవస్థానం నందు ఇరుముడులు కట్టించుకుని హరిహరపుత్ర అయ్యప్పస్వామి సన్నిధి శబరిమల బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా దేవస్థానంలో ప్రత్యేక హెూమ పూజలు చేసిన అర్చకులు అయ్యప్ప మాలధారణ స్వాములకు మంత్రోచ్చరణల మధ్య ఇరుముడులు కట్టి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప స్వామి మాలధారణ స్వాములు, కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఏవో మీరయ్యకు ఘనంగా వీడ్కోలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల వ్యవసాయ అధికారిగా రెండు సంవత్సరాలకు పైగా పని చేసిన ఏవో మీరయ్య ఏవో విజిలెన్స్(పదోన్నతి)గా ఏలూరుకు బదిలీ కావడంతో భట్టిప్రోలు రైతుసేవా కేంద్రంలో గురువారం ఆయనకు సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రతి ఒక్కరూ మీరయ్యకు శాలువాలు,బొకేలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేపల్లె వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఆర్ విజయబాబు,వివిధ మండలాలకు చెందిన మండల వ్యవసాయ అధికారులు సిహెచ్ సునీత(వేమూరు),ఆర్ వెంకటేశ్వర్లు (కొల్లూరు),వి లోకేశ్వరి (అమృతలూరు),బి ఆనందబాబు (చుండూరు),కే శారద (నిజాంపట్నం)ఏఈఓలు ఎస్ రజిని, రత్నరాజు ల తోపాటు మండల పరిధిలోని రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కోడిపందేలు పట్టించుకోని పోలీసులు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని అడవు లదీవి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజు కోడిపందాలు నిర్వహిస్తున్నారు. స్టేషన్ పరిధిలోని అడవులదేవి, కొత్త పాలెం, దిండి, కూచినపూడి, బొర్రావారిపాలెం, తదితర గ్రామాలలో రోజుకో గ్రామం చొప్పున ఎంచుకొని కోడి పందాల నిర్వహకులు జోరుగా వేలకువేలు ఖర్చుచేసి పందెపు పుంజులను కొనుగోలు చేసుకుని పందెములు నిర్వహిస్తున్నారు. ఒక ప్రక్క జిల్లా పోలీస్ అధికారులు జిల్లాలో ఎక్కడైనా కోడిపందాలు, జోధాలు, బెట్టింగులు, అసంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు ఉంటా యని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ అవిఖాతర్ చేయకు ండా మండలంలోని అడవులదీవి స్టేషన్ పరిధి గ్రామాల లో గుట్టు చప్పుడు కాకుండా కోడి పందెములు నిర్వహి స్తూ పై పద్యాలు కాస్తూ వేలకు వేలు పోగొట్టు కుంటు న్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. కోడిపం దనము లను అరికట్టాలని గ్రామప్రజలు, మహిళలు కోరుచు న్నారు.

# నిఘా నేత్రాల్లో పుల్లలచెరువు

- గతంలో సీసీ కెమెరాల నిర్వహణ మండలంలో శూన్యం
- చోరీలు, ప్రమాదాలు జరిగినా గుర్తించలేని వైనం
- ఎస్సై సంపత్ కుమార్ ప్రత్యేక చొరవతో 45 సిసి కెమెరాలు ఏర్పాటు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విభజన తరువాత ప్రభుత్వం శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యత నిచ్చింది. మండలంలో అన్ని ప్రాంతాల్లో పోలీసులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటి వల్ల ప్రమాదాలు, చోరీలు, గొడవలు, ట్రాఫిక్ జామ్ వంటి సమస్యలు తలెత్తినప్పుడు సీసీ కెమెరాల నుంచి చూసిన సమాచారం అధారంగా పోలీసులు క్షణాల్లో అక్కడికి చేరుకునే వారు. చైన్ దొంగతనాలు జరిగినప్పుడు దొంగల్ని ఇట్టే పట్టేసేవారు, బైక్‌ల చోరీలు కూడా పసిగట్టేవారు. అయితే గత ప్రభుత్వ హయాంలో సీసీ కెమెరాల అసలు లేకుండా పోయింది. సరైన నిర్వహణ లేక పోవడం కొన్ని చోట్ల కెమెరాలు అలంకరణ ప్రాయంగా మిగి





లాయి. చోరీలు జరిగినా.. దొంగల్ని గుర్తించడం పోలీసులకు పెద్ద ఛాలెంజ్‌గా మారింది. ఆ పరిసర ప్రాంతాల్లో ఏక్కడైనా నివాసాలు, దుకాణాలకు సీసీ కెమెరాలు ఉంటే తప్ప వివరాలను సేకరించడం పెద్ద తలనొప్పిగా ఉండేది.

**నిఘా నేత్రాలపై ఎస్సై ప్రత్యేక చొరవ**

పుల్లలచెరువు ఎస్సైగా సంపత్ కుమార్ రాగానే మండలంలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు. ముందుగా మండల కేంద్రంలో 8 సీసీ కెమెరాల ఏర్పాటుచేసి ఆయన పర్యవేక్షణ చేస్తున్నారు. గతంలో ఎన్ని సీసీ కెమెరాలు ఉండేవి వాటిలో ఎన్ని పని చేస్తున్నాయి అని తెలుసుకుని దాదాపు మండలంలో 45 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారం ప్రభుత్వ లక్ష్యం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రైతుల భూసమస్యల పరిష్కారం లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చింతపూడు గ్రామరెవెన్యూ సదస్సు జరిగినది. ఈ సందర్భంగా రెవెన్యూ పరిధిలో పలువురు రైతుల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన అర్జీలు స్వీకరించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు తమదృష్టికి తీసుకురావాలని అదేవిధంగా భూములకు సంభందించి 1బి, అడంగల్, ఇతర కంప్యూటరీకారణకు సంభందించి సరైన ఆధారాలు సమర్పించిన యెడల పరిశీలించి సక్రమంగా




ఉన్న అర్జీలు పరిష్కరిస్తామని అభ్యంతరాలు స్వీకరణకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ప్రజల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి, మాజీ సర్పంచ్ ముప్పాళ్ల నరసింహరాజు, వీఆర్వో కె.విష్ణు, న్యాయవాది రామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

# 'దూండి రాకేష్' ప్రమాణ స్వీకార ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా దూండి రాకేష్ ప్రమాణ స్వీకారం మహెూత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం పట్టణంలోని గీతా మందిరం నందు గురువారం ఉదయం జరిగింది. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా దూండి రాకేష్ ఈనెల 5వ తేదీన విజయవాడలోని గాంధీజీ మున్సిపల్ హై స్కూల్ ఆవరణలో ప్రమాణ స్వీకార మహెూత్సవం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వాసవి ఆర్యవైశ్య అన్నదాన సత్రం అధ్యక్షులు శ్రీరామ్ నాగేశ్వరరావు, శ్రీ చక్ర సహిత వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు



ఊటుకూరి రామకోటేశ్వరరావు, వాసవి అన్నదాన సత్రం కార్యనిర్వాహక అధ్యక్షులు భోజనపల్లి సత్యనారాయణ, అద్దంకి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ నెంబర్ చుండూరి మురళి సుధాకర్, 12వార్డ్ కౌన్సిలర్ అత్తులూరి రమేష్, తెదేపా సీనియర్ నాయకులు పొట్టి వెంకటశివరావు, మామిడి రాంబాబు, సంకా సుబ్రహ్మణ్యం (బాబు), పబ్బిశెట్టి శ్రీనివాసరావు, నూకల రామాంజనే యులు, ఆత్మకూరు మస్తానయ్య, చామర్తి శ్రీనివాసరావు, తదితర ఆర్యవైశ్యలు పాల్గొన్నారు.

# మండల స్థాయి స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ శిక్షణ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల తాసిల్దార్ కార్యాలయం నందు గల ఐసిడిఎస్ సమావేశ భవనం నందు నందు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ శిక్షణ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మండల విద్యాశాఖ అధికారులు జేవి సుబ్బయ్య, ఐ.పురుషోత్తం ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిక్షణకు మండలంలోని స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ బాధ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాజరైనారు. ఈ శిక్షణలో బాపట్ల జిల్లా సమగ్ర శిక్ష సి.ఎం.ఓ శ్రీనివాస రెడ్డి, ఏపిసి పి.నాగిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యి, పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతులు, పాఠశాల విద్యా ప్రణాళిక గురించి చర్చించడం జరిగింది. ఈనెల 4వ తేదీన పాఠశాల స్థాయిలో స్కూల్




మేనేజ్మెంట్ కమిటీ సభ్యులకు శిక్షణ ఇవ్వవలసిందిగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ బాధ్యులకు, ప్రధానో పాధ్యాయులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కె.సుబ్బారావు, పి.శ్రీనివాసరావు, టి.బంగారు నాయుడు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్లు చెరుకూరి రాంబాబు, డి.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యక్తిని గాయపరచిన కేసులో ఆరునెలలు జైలుశిక్ష

కనిగిరి, మేజర్‌న్యూస్: వ్యక్తిని గాయపరిచిన కేసులో ఆరు నెలలు జైలు శిక్ష, 500 రూపాయలు జరిమానా విధిస్తూ కనిగిరి జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి కె.భరత్ చంద్ర గురువారం తీర్పు వెల్లడించారు. 2017వ సంవత్సరం ఆగస్టు నెల 29వ తేదిన రాత్రి 8 గంటల సమయంలో పామూరు పట్టణంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు జరుగుతుండగా ఆకుల మోహనరావు మరి కొంతమంది ఊరేగింపు చూసుకుంటూ ముందుకు పోవుచున్న సమయంలో కటకం రవి అనే వ్యక్తి వంకాయ బాంబును కాల్చుగా ఆ నిప్పురవ్వలు వచ్చి అక్కడ ఉన్న వారిపై పడగా అతనికి జాగ్రత్తగా కాల్చుకోమని మోహన్ రావు తదితరులు చెప్పారు. ఊరేగింపు ముగించుకొని మోహనరావు, మిగతావారు తిరిగి గవర్నమెంట్ కాలేజీ వద్దకు రాగానే కటకం రవి అనే వ్యక్తి ఆకుల



మోహనరావు అనే వ్యక్తి ముఖముపై గట్టిగా కొట్టగా మోహనరావు పక్కనే ఉన్న టెలిఫోన్ స్తంభంపై పడి గాయపడినాడు. మోహనరావు ఫిర్యాదు మేరకు పామూరు పోలీస్ స్టేషన్ నందు 99/2017గా కేసు నమోదు చేసినారు. ఆ కేసు విచారణకు రాగా కనిగిరి జుడిషియల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి కె.భరత్ చంద్ర కేసు రుజువైనందున ముద్దాయి కటకం రవికి ఆరు నెలల జైలు శిక్ష, ఐదు వందల రూపాయలు జరిమానా విధుస్తూ గురువారం తీర్పు చెప్పారు.

## డివైడర్‌ను ఢీకొన్న ద్విచక్ర వాహనం ఒకరికి గాయాలు



అద్దంకి మేజర్‌న్యూస్ నామ్ రహదారిపై గోపాలపురం వద్ద రోడ్డు మధ్యలో డివైడర్ ను ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ సంఘటన గురువారం మధ్యాహ్నం జరిగింది. అందిన సమాచారం మేరకు ఒంగోలుకు చెందిన పఠాన్ నాయక్ ఒంగోలు నుంచి పుల్లలచెరువు గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. గోపాలపురం సమీపంలో స్పీడ్ బ్రేకర్ వద్ద తాను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వాహనం నడుపుతున్న పటాన్ నాయక్ కు గాయాలు కాగా 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## నేడు మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా విజయవాడలో భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వ హిస్తున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. విజయవాడలోని హెూటల్ లెమన్ ట్రీ ప్రీమియర్ నందు ఉదయం 10 గంటలకు మహిళ ఉపాధ్యాయులకు పురస్కార గ్రహీతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించబడును. చదువుల తల్లి సరస్వతి బాయ్ పూలే ఎంతో మందికి ఆదర్శవంతంగా నిలిచారని అలాంటి మహాతల్లిని గుర్తు చేసుకుంటూ మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించడం రామచంద్ర యాదవ్‌కి ఆ గౌరవం దక్కుతుందని ఆయన చెప్పారు. రాజకీయ పార్టీలు కూడా సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొని విజ యవంతం చేయాలని శ్రీనివాసులు కోరారు.

## నిరుపేద కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నల్ల బండబజార్లో ఎస్సీ పాలెంలో నివసిస్తున్నటువంటి పల్లపాటి జోసఫ్‌ను నిరుపేద కుటుంబంగా గుర్తించి వారికి ఆర్థిక సహాయం చేయమని నల్లబండ బజార్ పట్టణ నివాసులు అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ టీం సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు టీం సభ్యుల సహకారంతో పదివేల రూపాయలు బాధితునికి ఆర్థిక సహాయం అందచే శారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు, అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ పంధన బోయిన భూపాల్, సభ్యులు బాలసుబ్బయ్య, నారాయణ, పెద్దన్న, రంగస్వామి, రంగయ్య పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామి దేవస్థానంలో శత రుద్రయోగం పూజలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామ హైవే సమీపంలో ఉన్న శ్రీ ప్రసన్న కాలభైరవ స్వామి దేవస్థానంలో గురువారం శత రుద్ర యోగం పూజా కార్యక్రమాలు మూడు రోజుల వరకు ఇక్కడ నిర్వహిస్తారని అర్చకులు పేర్కొన్నారు. ఈ పూజలకు భక్తులు అధిక సంఖ్యలో చేరుకోవడం జరిగింది అన్నారు.

## తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలో తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ పెద్ద దోర్నాల మండల విద్యాశాఖ అధికారులు మస్తాన్ నాయక్, కొండలరావు చేతుల మీదుగా తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరింప చేయడం జరిగింది. ఎంఈఓ మస్తాన్ సామాజిక స్పృహ కలిగిన బాధ్యతతో పనిచేస్తున్న తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డివిజన్ అధ్యక్షులు రెహమాన్, ప్రధాన కార్యదర్శి మండ్ల శ్రీనివాసులు, కోశాధికారి రెహంతుల్లా, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి, ఝాన్సీ, మొహంత్ నాయక్ పాల్గొనడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గ్రామాలలో రెవెన్యూ సదస్సుల ను ఏర్పాటు చేస్తుందని ప్రజలు తమ భూ సంబంధిత సమస్యలపై అధికారులకు తమ సమస్యలను తెలుపుకోవాలని పరిష్కరించుకోవాలని తాసిల్దార్ కే రవిబాబు అన్నారు. మండలంలోని కుందుర్రు గ్రామంలో గురువారం జరిగిన గ్రామసభలో ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకున్నారు ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బుర్రి కాటమయ్యను పరామర్శించిన అన్నా రాంబాబు

మర్కాపురం, మేజర్‌న్యూస్: ఒంగోలు కిమ్స్ హాస్పటల్ నందు మార్కాపురం పట్టణానికి చెందిన 14వ వార్డ్ కౌన్సిలర్ బుర్రి ఎల్లమ్మ భర్త కాటమయ్యా నిన్నటి రోజున తీవ్ర అనారోగ్యానికి గురై కిమ్స్ హాస్పటల్ నందు ఐసియూలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమనవ్యయకర్త అన్నా రాంబాబు పరామర్శించి డాక్టర్‌లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది.



# 'సూర్య' నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన అధికారులు, నాయకులు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: సూర్య 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను మండలంలోని కుందుర్రు గ్రామంలో తాసిల్దార్ కే రవిబాబు బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు ఇతర అధికారులు ఆవిష్కరించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షపాతిగా సూర్య పత్రిక పోరాడు తోందని తాసిల్దార్ కే.రవిబాబు అన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రజలకు చేరవేయడంలో సూర్య పత్రిక ముందుంటుందని తేలప్రోలు రమేష్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్ ఎండోమెంట్ అధికారి అంజిరెడ్డి కొప్పుక కొండలు నాగు బోతు శ్రీనివాసరావు వీఆర్వో రోశయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్రికెట్ దుస్తులు బాలికలకు బహూకరణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుకూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి గుండెపునేని రమేష్ పాఠశాలకు క్రికెట్ డ్రెస్సులు 13 మంది విద్యార్థులకు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.అనురాధ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ మాట్లాడుతూ ఇక్కడ ఈ పాఠశాలలో చదువుకొని విద్యార్థి ఈ పాఠశాలకు ఈ క్రీడాకారులకు 13 మందికి దుస్తులు పంపిణీ చేయాలనే మంచి నిర్ణయం రావడం గొప్ప విశేషం అన్నారు. అదే విధంగా ఈ పాఠశాలలో ఇక్కడ చదువుకుని మరి ఎన్నో మంది పూర్వ విద్యార్థులు స్థిరపడి మంచి స్థాయిలో ఉన్నారని వాళ్లు కూడా గుర్తించుకుని పాఠశాలకు అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహాయ సహకారం ఎంతో అవసరమని ప్రతి పూర్వ విద్యార్థులు పాఠశాల ఏదో ఒకటి సహకారం అవసరమని హెచ్ఎం అనురాధ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అందరూ కలిసి క్రీడలకు దుస్తులు పంపిణీ చేయడానికి పూర్వ విద్యార్థి కొండపునేని రమేష్‌కు ఘనంగా శాలువాతో సత్కరించారు.

# ఐపిఎం ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైద్య ఆరోగ్య శాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, డిపార్ట్ మెంట్‌లో అన్ని క్యాడర్‌ల ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఐపియం ఉద్యోగుల సంఘం 2025 కాలమానిని గురువారం ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, ఫుడ్ సేఫ్టీ కమిషనర్, ఐపియం డైరెక్టర్ వాకాటి కరుణ ఆవిష్కరించారు. ఐపియం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో జాయింట్ ఫుడ్ కంట్రోలర్ ఎన్. పూర్ణచంద్రరావు, నాయకులు జయప్రకాష్, రవీంద్రారెడ్డి, ఎంవి.లక్ష్మి, శివకుమార్, అఖిల్, భాస్కరరావు, నాగేశ్వర్ రెడ్డి, రామకృష్ణ, వెంకట్రావు, ధనలక్ష్మి పాల్గొన్నారు.

# శ్రీగిరిలో భక్తిశ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం, శ్రవణా నక్షత్ర పూజలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రవణానక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం, చతుర్వేద పారాయణ, విష్ణు సహస్ర నామ పారాయణ జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, కార్యనిర్వహణధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మణికంఠకు మానవత ద్వారా సహాయం



పొదిలి,మేజర్‌న్యూస్:కీర్తిశేషులు వందవాసి కోటయ్య, సతీమణి అనంతలక్ష్మి సంవత్సరీకం సందర్భంగా ఆమె సోదరుడు వాగిచర్ల వెంకటేశ్వర్లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున అనారోగ్యంతో బాధపడుతున్న మణికంఠకు రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. స్థానిక పిఎన్ఆర్ కాలనిలో నివసించే మణికంఠ అనే నిరుపేద యువకుడు ఆకస్మాత్తుగా తన రెండు కాళ్ళు చచ్చుబడి నడవలేని స్థితిలో కడు పేదరికాన్ని అనుభవిస్తున్న తరుణంలో మానవత జిల్లా కార్యదర్శి కే.యల్లమందారెడ్డి ద్వారా విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి ఆసుపత్రి ఖర్చుల నిమ్మిత్తం ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో వాగిచర్ల వెంకటేశ్వర్లు,కే యల్లమందా రెడ్డి, ఎక్కలి శేషగిరి,కంకణాల రమేష్ మామిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## మండలస్థాయి స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల దోర్నాలలో గురువారం మండల స్థాయి స్కూల్ మేనేజమెంట్ కమిటీ వర్క్ ఓరంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఎస్.ఎం.సి సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ఎం.మస్తాన్ నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ కీలకం అని ప్రతి కార్యక్రమంలో తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధిలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి-2 కొండలరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల కార్యక్రమంలో పాల్గొనాలని డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పరివేక్షణ చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిలుగా శ్రీనివాసులు, పి.వీరబాద్రారెడ్డి, ఏడుకొండలు, ఉపాధ్యాయులతో పాటు సి.ఆర్.ఎం.టి.లు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం, వస్త్రాల పంపిణీ



మార్టూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కోరిగుంట్ల గవర్నమెంట్ హాస్పిటల్ పక్క రోడ్డులోని వెంకయ్య ఆశ్రమంలో మార్టూరు వాస్తవ్యులు బి.గీతాన్వి రెండవ పుట్టినరోజు, నూతన సంవత్సరం సందర్భంగా తండ్రి మల్లికార్జున్‌రావు(ఎన్నారై), తల్లి అనుపమ, తాతయ్య బి.వీర వసంతరావు, నానమ్మ వెంకట సుబ్బాయమ్మ, కుటుంబ సభ్యులు ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం, వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా షేక్ సైదా (మార్టూరు ఎస్ఐ), షేక్ బాషా(ఏఎస్ఐ), కె.సీనా నాయక్ (చీఫ్ మేనేజర్ యూనియన్ బ్యాంక్ బల్లికురవ), సి.రవీంద్రబాబు (యూనియన్ బ్యాంక్ మేనేజర్), జీవన్ బాబు(మేనేజర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ మార్టూరు), గడ్డం.మస్తాన్ వలి(మాజీ వర్క్స్ బోర్డ్ సెక్రటరీ), కాకోలు.వెంకటేశ్వర్లు, ఎస్డి సంసుద్దీన్, శివ, ఆశ్రమ నిర్వాహకుడు తన్నీరు శివరాజేష్, వీర వసంతరావు, వెంకటసుబ్బయమ్మ, ఇతరులు పాల్గొన్నారు. ఆశ్రమం నిర్వాహకుడు తన్నీరు శివ రాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## పాత మాగులూరులో లారీ ఢీకొని వ్యక్తి మృతి



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని పాతమాగులూరు గ్రామంలో జనవరి రెండవ తేదీ సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో నడిరోడ్డుపై లారీని నిలిపివేసి డ్రైవర్ ఇటువంటి సిగ్నల్స్ వేయలేదు అది గమనించని శివ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంతో వెనక నుండి లారీని ఢీకొట్టాడు ఈ ప్రమాదంలో శివ అక్కడికక్కడే మృతి చెందారు మృతునికి నరసరావుపేట గ్రామమని ఎస్సై పట్టాభిరామయ్య తెలిపారు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు





# కొత్త ఏడాదిలో రెట్టింపు ఉత్సాహంతో పని చేద్దాం

## ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి పాటుపడుదాం - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాకు శుభాకాంక్షలు తెలిపిన అధికార యంత్రాంగం

ఒంగోలు, మేజర్‌న్యూస్: 2025 సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధి సాధించేలా అధికారులందరూ సమన్వయంతో, పరస్పర సహకారంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్‌లోని పలు విభాగాల ఉద్యోగులు గురువారం ప్రకాశం భవనంలో కలెక్టరును మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ బి.చిన ఓబులేసు, ఆర్డీవోలు కె.లక్ష్మీప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, ఇతర అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, చీమకుర్తి





బధిరుల పాఠశాల విద్యార్థులు, ఇతర పాఠశాలల విద్యార్థులు ఉన్నారు. అధికారులు తెచ్చిన కేకును కలెక్టర్ కట్ చేసి ఆర్డీవో, కలెక్టరు ఈ సందర్భంగా పరస్పరం కేకు తినిపించుకున్నారు. జాయింట్ కలెక్టర్‌ను కూడా ఆయన ఛాంబర్లో వివిధ శాఖల ఉన్నతాధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఔదార్యం

## 108లో ప్రసవించిన తల్లికి మందులు, ఆర్థిక సహాయం, బట్టల పంపిణీ

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యశోద అనే మహిళకు, బిడ్డకు అవసరమయ్యే మందులు, ఆర్థిక సహాయం, నూతన వస్త్రాలను అందజేసి మరోసారి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఎర్రబనపల్లి గ్రామ పంచాయతీ అగ్నిపురి ఎస్సీకాలనీకి చెందిన గుంటూరు యశోద అనే మహిళ 108లో ప్రసవం చెంది ఆడబిడ్డకు జన్మనిచ్చి దర్శి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుంది. సమాచారాన్ని అందుకున్న ఒక డాక్టర్‌గా మానవత్వంతో యశోదకు అవసరమయ్యే మందులు, ఆర్థిక సహాయం, దుస్తులను పంపిణీ చేశారు.

## మండలంలో భూ ప్రకంపణలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో మరోసారి భూ ప్రకంపణలు చోటు చేసుకున్నాయి. గురువారం మధ్యాహ్నం 1.40 నిముషాలకు భూమి సెకను పాటు కంపించింది. ముండ్లమూరు, పసుపుగల్లు, రావిపాడు, వేంపాడు, పోలవరం గ్రామాలలో భూ ప్రకంపణలు చోటు చేసుకుంది. పెద్ద శబ్దం రావటంతో ప్రజలు భయకంపితులయ్యారు. ఇరవై రోజులు క్రితం ఎనిమిది సార్లు మండలంలోని పలు గ్రామాలలో భూ ప్రకంపణలు చోటు చేసుకున్నాయి.

# పేదల మనిషి కామ్రేడ్ అంజయ్య

## శత జయంతి ఉత్సవాల సన్నాహక సమావేశంలో పలువురు వక్తలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: పుట్టింది ధనిక కుటుంబంలోనైనా పేదల పక్షాన నిలిచి అనేక ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన వ్యక్తి కామ్రేడ్ నల్లూరి అంజయ్య అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఆదర్శనీయుడు, నిస్వార్థ కమ్యూనిస్టు, సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ నల్లూరి అంజయ్య శత జయంతి ఉత్సవాల నిర్వహణ సన్నాహక సమావేశం ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుజ్జుల ఈశ్వరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థిగా బనారస్‌లో కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడైన అంజయ్య, అక్కడ జరిగిన మత కల్లోల కారణంగా స్వగ్రామమైన కొత్తపల్లి వచ్చారన్నారు. జిల్లావ్యాప్తంగా కామ్రేడ్ నల్లూరి




అంజయ్య శతజయంతి ఉత్సవాలను జరపటమే కాకుండా, అంజయ్య జీవిత చరిత్రను నేటి యువతకు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) మాట్లాడుతూ కామ్రేడ్ నల్లూరి అంజయ్య పార్టీకి చేసిన సేవలను గుర్తుపెట్టుకుని పెద్దకొత్తపల్లి గ్రామ ప్రజలు గ్రామంలో అంజయ్య స్థూపంతో పాటుగా, వేదికను ఏర్పాటు చేశారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ నల్లూరి అంజయ్య శత జయంతి ఉత్సవాలతో పాటు, సిపిఐ శత జయంతి ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు కె.వీరారెడ్డి, వి.హనుమారెడ్డి, ఆర్.రామకృష్ణ, ఎం.విజయ, సయ్యద్‌మౌలాలి, పి.ప్రభాకర్, సంతనూతలపాడు నియోజకవర్గ కార్యదర్శి నల్లూరి మురళి, ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో రజకులకు సముచిత స్థానం

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రజకులకు సముచిత స్థానం కల్పించారాని నియోజకవర్గ రజక సాధికార కన్వీనర్ పూరిమెట్ల ఎల్లయ్య అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం నూతనంగా ఏర్పర్చిన రజక కార్పొరేషన్‌లో గుర్రపుసాల రామకృష్ణకి డైరెక్టర్‌గా సముచిత



స్థానం కల్పించారన్నారు. విజయవాడ బీసీ సంక్షేమ శాఖ భవనంలో ప్రమాణ స్వీకార కార్యక్రమంలో టీ.లక్ష్మి నారాయణ టిడిపి చాత్తాద శ్రీ వైష్ణవ సాధికార కమిటీ స్టేట్ మెంబర్, పురిమెట్ల ఎల్లయ్య పాల్గొని రామకృష్ణను శాలువా పూలమాలతో సత్కరించి ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# సదరం ధ్రువీకరణ పత్రాలు నిశితంగా పరిశీలించాలి

**మొదటి పేజీ తరువాయి** గుంటూరు జెడ్‌పి డిప్యూటీ సీఈఓ కృష్ణ, డిఆర్‌డిఏ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పరిశీలనకు చర్యలు తీసుకోవాలి

ఒంగోలు: ఎన్‌టిఆర్ భరోసా పెన్సషన్‌ల పథకానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, పంచాయితీరాజ్, సెర్ప్ శాఖల ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్యశాఖ కుటుంబ సంక్షేమ శాఖ, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ చక్రాల కుర్చీలో మంచానికి పరిమితమై నడవలేని స్థితిలో ఉన్న రూ.15 వేలు పెన్షన్ తీసుకుంటున్న లబ్దిదారుల సదరం సర్టిఫికేట్స్ పరిశీలనకు జిల్లా స్థాయిలో స్పెషలిస్ట్ డాక్టర్స్‌తో వైద్య బృందాలను ఏర్పాటు చేసి జనవరి 31లోపు అర్హులు, అనర్హులను గుర్తించడానికి మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేసి వైద్య ఆరోగ్యశాఖ డి.ఆర్.డి.ఏ పంచాయితీరాజ్, మునిసిపల్ అడ్మినిస్టేషన్, తదితర శాఖల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి తగిన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. జమున, డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ సూరిబాబు, జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ సురేష్‌కుమార్, డి.ఆర్.డి.ఏ పిడి రవికుమర్, జడ్పీ సిఈవో చిరంజీవి, డిపిఓ చిరంజీవి, అన్ని మున్సిపల్ కమిషనర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉగ్రను కలసిన చిన్ని, నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు బుధవారం జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని సి.ఎస్.పురం పట్టణానికి చెందిన ప్రముఖులు మన్నేపల్లి చిన్ని,పలువురు నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలకు మరింత సేవలు అందించి అన్నిరంగాల్లో అభివృద్ధి జరగాలని కోరుకుంటూ ఎమ్మెల్యే ఉగ్రకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మన్నేపల్లిచిన్ని,టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దాసరి మల్లిఖార్జున, యం.శ్రీనివాసులు, ఐ.లక్ష్మణ్ పలువురు మండలానికి చెందిన అభిమానులు పాల్గొన్నారు.

## ఐక్యవేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



అద్దంకి, మేజర్‌న్యూస్: సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సింగరకొండ లోని గురుకుల పాఠశాలలో గురువారం సాయంత్రం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సావిత్రిబాయి "పూలే జీవిత చరిత్ర" అనే అంశంపై వ్యాచారచన పోటీలు నిర్వహించగా 109 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గాయత్రి దేవి, ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు, షేక్ మస్తాన్ రావు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, గురుకులం ఉపాధ్యాయనిల పర్యవేక్షణలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు మెమొంటోస్ మూడవ తేదీ శుక్రవారం ఉదయం అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా గురుకులంలో పనిచేస్తున్న 26 మంది మహిళా ఉపాధ్యాయులను సన్మాన కార్యక్రమం జరుగుతుందని ఐక్యవేదిక బాధ్యులు చందపల్లి నాగేశ్వరరావు సయ్యద్ హుస్సేన్ అంకం నాగరాజు విస్తర్ల వెంకట సుబ్బారావు తెలిపారు.

## మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: మొక్కజొన్నలు కత్తెర పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ సహాయ సంచాలకులు కే ధనరాజ్ అన్నారు. మండలంలోని కలవకూరు సింగరకొండ పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం గురువారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకట కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు కే ధనరాజ్ మాట్లాడుతూ మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణ కొరకు నోవాలురాన్ 5.25శాతం, ఏమామెక్టిన్ బెంజొయేట్ 0.9 శాతం ఎకరాకు 300 ఎంఎల్ మొవ్వు లో పడేటట్లు పిచికారీ చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని, రైతులు అందరూ తాము పండించిన పంటలను మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. కార్యక్రమం లో ఉద్యాన అధికారి ఎస్ దీప్తి, ఏ.ఈ. ఓ కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి బాబు, మస్తాన్ రావు, మానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్డ సంచులతో స్వాగతం పలుకుదాం

బాపట్ల, మేజర్‌న్యూస్: పర్యావరణానికి హానిచేసే క్యారీ బ్యాగులు విడనాడి, గుడ్డ సంచులు వాడటం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెంకట మురళి పిలుపునిచ్చారు. గుడ్డ సంచులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదామని ఆయన అన్నారు.ఈ సంచులను వాడటం వల్ల భావితరాల వారి భవిత భద్రంగా వుంటుందని ఆయన చెప్పారు. 2025 లో గుడ్డ సంచులే వాడతామని ప్రతి ఒక్కరు నూతన సంవత్సర తీర్మానాన్ని చేసుకోవాలని కోరారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో బుధవారం గుడ్డ సంచుల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. క్యారీ బ్యాగులు వాడటం వల్ల భూతాపం అధికమై, భవిష్యత్తులో మానవాళి మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆయన చెప్పారు. క్యారీ బ్యాగులు భూమిలో కరిగిపోకుండా శాశ్వతంగా నిలిచిపోయి, భూగర్భ జలాల అభివృద్ధిని అడ్డుకుంటాయి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, నాళం వారి వీధి లోని ఫ్రెండ్స్ సంస్థ నిర్వాహకులు నాళం శ్రీనివాస రావు, సిబ్బంది పాల్గొన్నారు, ప్రజలకు పంపిణీ నిమిత్తం 400 గుడ్డ సంచులను పురపాలక సంఘానికి అందజేస్తున్నట్లు ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు తెలిపారు.

# రక్తనిధి కేంద్రానికి రిఫ్రిజిరేటర్ అందించిన దండుప్రోలు




రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె తీర ప్రాంతానికి ఒక గొప్ప సదుపాయం అయినటువంటి ఈ రక్తనిధి కేంద్రం యొక్క అవసరాలను స్థానిక దాతలు ముందుకు వచ్చి దండుప్రోలు పిచ్చయ్య అందజేసిన విధంగా తమ సహాయ సహకారములు అందజేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా వైస్ చైర్మన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ చైర్మన్ ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య కోరారు. గురువారం రేపల్లె పట్టణానికి చెందిన ఆక్వా రంగంలో ఖ్యాతి గడించిన ప్రముఖ వ్యాపారవేత్త దండుప్రోలు పిచ్చయ్య రేపల్లె పరిసర ప్రాంతాలకే కాకుండా కృష్ణానది ఆవలి ఒడ్డున ఉన్న కృష్ణా జిల్లా ప్రాంత వాసులకు కూడా అందుబాటులో ఉండి వారి ఆరోగ్య అవసరాలను అత్యవసర పరిస్థితులలో తీరుస్తూ ఎందరికో ప్రాణదానాన్ని చేస్తున్న స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కు చెందిన రక్తనిధి కేంద్రానికి 50 వేలకు పైగా విలువ చేసే రిఫ్రిజిరేటర్ ఏసీ ఎక్విప్మెంట్ లను కీర్తిశేషులు తన తండ్రి కొత్తపాలెం గ్రామానికి చెందిన దండుప్రోలు పెదసుబ్బారావు జ్ఞాపకార్థం వితరణగా అందచేశారు. ఈ వితరణ కార్యక్రమానికి రెడ్ క్రాస్ సీనియర్ సభ్యులు ప్రముఖులు 75 పర్యాయాలకు పైగా రక్తదానం చేసిన సమాజ సేవకులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగి అయిన గురు ప్రసాద్ తన సహాయ సహకారాలను అందజేశారు. దాత ప్రముఖ వ్యాపారవేత్త దండుప్రోలు పిచ్చయ్య మాట్లాడుతూ మన ప్రాంత నాయకులు మంత్రివర్యులు అయినా అనగాని సత్యప్రసాద్ ఇచ్చిన స్ఫూర్తితో ను తీర ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తన తండ్రి పేరు మీద ఈ సహాయం చేసినట్లు ముందు ముందు కూడా పేదల నిరుపేదల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా తన వంతు సహాయ సహకారాలను అందజేయగలనని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మోపిదేవి వీర్రాజు, దేవగిరి రవి, డి అమర్నాథ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ కోశాధికారి అడుసు మల్లి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని కాపాడిన బాపట్ల పోలీసులు




బాపట్ల మేజర్ న్యూస్: ఆత్మహత్య గురించి సమాచరం తెలుసుకున్న జిల్లా పోలీసులు నిమిషాల వ్యవధిలోనే హైదరాబాద్ కు చెందిన యువకుడు ప్రాణాలు కాపాడారు. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలో బంజారా హిల్స్ ప్రాంతంలో వ్యక్తిగత పనులు చేసుకుంటూ నివాసముండే చల్లా రామారావు కుమారుడు శ్రీను (26 సం.లు) జనవరి 2న గురువారం ఉదయం తన వ్యక్తిగత సమస్యలతో ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో హైదరాబాదు నుండి బాపట్ల పట్టణానికి వచ్చి వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలుపగా. విషయం తెలుసుకున్నా అతని బంధువులు బాపట్ల పోలీసులకు సమాచారం అందించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ అహ్మద్ జానీ వేగంగా స్పందించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అతడు బాపట్ల రైల్వే స్టేషన్ దగ్గరలో ఉన్నట్లు గుర్తించి తక్షణం వారి సిబ్బందితో ఆ ప్రదేశానికి చేరుకుని ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న యువకుడిని కాపాడి స్టేషన్ కు తీసుకొని వచ్చి యువకుని బంధువులకి సమాచారం అందించి ఆత్మహత్యకు ఎప్పుడు ఇచ్చిన యువకునికి కౌన్సిలింగ్ నిర్వహించి వారి బంధువులకు క్షేమంగా అప్పగించారు. జిల్లా పోలీసు యంత్రాంగం వేగంగా స్పందించి సమాచారం అందించిన నిమిషాల వ్యవధిలోనే ఆచూకీ గుర్తించి క్షేమంగా అప్పగించినందుకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి కి, బాపట్ల పట్టణ పోలీసులకు యువకుడి బంధువులు కృతజ్ఞత తెలిపారు.

## టీవీ నరసింహారావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి



అద్దంకి మేజర్ న్యూస్. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, శాస్త్రీయ ఆలోచనలు పెరిగేలా చివరిదాకా తన వంతు పోరాటం సాగించిన సామాజిక కార్యకర్త టీవీ నరసింహారావు అని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. గురువారం స్థానిక పోతురాజు గండి వీధిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఉపాధ్యాయుడు తోట వెంకట నరసింహారావు సంతాప సభ జరిగింది. సిపిఎం టౌన్ కార్యదర్శి తంగరాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సభలో గంగయ్య మాట్లాడుతూ రావినూతల గ్రామానికి చెందిన నరసింహారావు కేవిల్ కాంతారావు శిష్యుడుగా, వామపక్ష భావజాలాన్ని, శాస్త్రీయ ఆలోచనలను బలంగా ప్రచారం చేసిన వ్యక్తి అని, ఉపాధ్యాయ వృత్తిని క్రమశిక్షణతో నిర్వహిస్తూనే విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంచేందుకు కృషి చేశారన్నారు. తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి దానికి లోబడి సూటిగా ప్రశ్నించటం ఆయన నుండి నేర్చుకోవాల్సిన అతి ముఖ్యమైన విషయం అన్నారు. తన పిల్లల అభివృద్ధిని కళ్లారా చూసుకోకుండా అతి చిన్న వయసులో మృతి చెందటం చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యులకి జిల్లా పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. డాక్టర్ వై హనుమంతరావు మాట్లాడుతూ నరసింహారావు జీవితమంతా హక్కులు లేకుండా కేవలం బాధ్యతలనే తీసుకున్నాడని, ఉపాధ్యాయ వృత్తిని అంకిత భావంతో పని చేశాన్నారు. డాక్టర్ కే నాగేశ్వరరావు , జె బి బి రాష్ట్ర నాయకులు కేవిల్ కాంతారావులు తమ సంతాప సందేశాలను ఆయా సంఘాల ద్వారా పంపించారు. కార్యక్రమంలో యూటీఎఫ్, జె వి వి, నేస్తం లతో పాటు వివిధ రంగాలకు చెందిన వారు పాల్గొని నివాళి అర్పించారు.

# సిపిఐ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: వస్త్ర ప్రపంచానికి వన్నెతెచ్చిన చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నాయని ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా చేనేత కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని పాలకులు మారుతున్నా,నేతన్నల తలరాతలు మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో చేనేతకు పూర్వ వైభవం తీసుకొస్తామంటూ అధికారంలోకి వస్తున్న పాలకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయింపులో కోత విధిస్తున్నాయని బాలాజీ ఆరోపించారు.చేనేత పరిశ్రమ రక్షణకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని బాలాజీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు,సిపిఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు,చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోట్టేశ్వరరావు, గొట్టుముక్కల లక్ష్మీ, కె.వీర మోహన్ రావు, వి.ఆంజనేయులు,వి.శ్రీనివాసరావు, ఎఐవైఎఫ్ నాయకులు వి.శ్రీనివాస రావు,ఓబులశెట్టి రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెకూనలో విద్యా కమిటీల శిక్షణ తరగతులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల స్థాయిలో ఉన్న పాఠశాలల విద్యా కమిటీలు అందరూ పాఠశాలల పట్ల శ్రద్ధ వహించి సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి నీలం దేవరాజు తెలిపారు. గురువారం మండలంలోని పల్లికోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యా కమిటీల శిక్షణా తరగతులు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా కమిటీలలో ఎన్నికైన వారందరూ తమ కర్తవ్యాలను బాధ్యతల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నా రు.విద్యార్థులకు అందించవలసిన ఆహారం మరియు వారి తరగతుల నిర్వహణ వంటి కార్యక్రమాల పట్ల శ్రద్ధ వహించాలన్నారు.అదేవిధంగా తరచూ తల్లిదండ్రుల సమావేశాలను ఏర్పాటు చేసి విద్యార్థుల సామర్థ్యాల గురించి తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్ లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చందోలు ఆలయాల ఈవోగా ఘంటసాల



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని చందోలు గ్రూపు దేవస్థాన ముల లో ఈవోగా పనిచేస్తూ విరమణ పొందిన కె.నాగేశ్వరరావు స్థానంలో డాక్టర్ ఘంటసాల నరసింహమూర్తిని ఆ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణను నియామిస్తూ ఆదేశములు జారీ చేశారు. నరసింహమూర్తి గతంలో ఐదు సార్లు ఈ గ్రూపులో ఈవో గా పని చేశారు. ప్రస్తుతం ఆరవసారి నియామకం కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ చందోల గ్రూపు దేవస్థానంలో గల ఆలయములను ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు శాసనసభ్యుల సలహా సూచన మేరకు, గ్రామస్తులు భక్తుల సూచనలతో అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా తన శాయశక్తుల ప్రయత్నిస్తానని అన్నారు.

## బెల్ట్ షాప్ పై దాడి ఒక వ్యక్తిపై కేసు నమోదు



వేమూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై గురువారం దాడులు నిర్వహించడం జరిగిందని ఎక్సైజ్ రవికుమార్ తెలియజేశారు.కొల్లూరు మండలంలోని పెదలంక గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి ఎనిమిది మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.వ్యక్తిపై కేసు నమోదు నమోదు చేసినట్లు సిఐ వివరించారు.దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై జగదీష్,బ్బంది పాల్గొన్నారు.

## ఫ్రైడే ఫ్రైడే నిర్వహించండి: కమిషనర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తర్వుల ప్రకారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమమును గురించి బాపట్ల పురపాలక సంఘము నందు సచివాలయ శానిటేషన్ సెక్రటరీలతో, ఏ.ఎన్.ఎం లతో కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి సమావేశం నిర్వహించారు. పట్టణ పరిధిలో కొబ్బరిబోండాల నందు నీరు నిలిచియుండే అవకాశం ఉన్నందున యాజమానులు గమనించి వాటిని తొలగిచుకోవాలన్నారు ఆలాగుననే కూలర్ లు టైర్ లలో నీరు నిలిచి అవకాశమున్నందున వాటి లోని నీటి నిల్వలను తొలగించాలన్నారు.తొట్టెలు, డ్రమ్ములు ఇంటి పరిసరాలలో ఉండే నీటి నిల్వలను గుర్తించి వాటిని శుభ్రపరచుకోవాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకుల మీద దోమలు జొరబడని మూతలు బిగించాలన్నారు. పై తెలిపిన విధంగా గృహ యజమానులు జాగ్రత్తలు తీసుకొని ప్రతి శుక్రవారం ను డ్రైడే గా పాటించి డెంగ్యూ నుండి రక్షణ పొందాలని అన్నారు.

## మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: విద్యార్థులలో వున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఎగ్జిబిషన్ లు ఎంతగానో ఉపయోగపడతాయని మండల విద్యా శాఖ అధికారి నీలం దేవరాజు అన్నారు.గురువారం స్థానిక తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ను ఆయన ప్రారంభించారు.ఈ క్రమంలో పలు పాఠశాలల్లో విద్యార్థులు ఆవిష్కరించిన పలు విజ్ఞాన వస్తువులను ఆయన తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఎగ్జిబిషన్ ఉపయోగపడతాయన్నారు. అందుకోసం తరచూ ఇటువంటి ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అప్పుడే విద్యార్థులు సాంకేతిక పరంగా మరింత అభివృద్ధి సాధించగలుగుతారన్నారు.ఈ కార్యక్రమంలో తమ్మన మల్లికార్జున ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరు రామకోటేశ్వరరావు,చన్న ఉమామహేశ్వరరావు,కోటేశ్వరమ్మ, బెల్లంకొండ శ్రీనివాసరావు, మురళీధర్ తదితరులతో పాటు మండల పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## యాజకులకు ఆహార, దుప్పట్ల పంపిణీ



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: తోటి వారికి సాయం చేసే గుణం నేటి యువతలో పెరగాలని హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు పేర్కొన్నారు. నూతన సంవత్సరం ప్రారంభం పురస్కరించుకుని జనవరి ఒకటో తేదీన బాపట్ల, చీరాల ప్రాంతంలోని సుమారు 150 మంది యాజకులకు హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు ఫుట్ పాత్ ప్రాంతాల్లో యాజకులుగా ఉన్న వారికి వారు తయారు చేసిన ఆహార పొట్లాలను, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులు మాట్లాడుతూ కొన్నాళ్లగా తమ చేస్తున్న సేవా కార్యక్రమం ఈ ఏడాది మరింత విస్తృతంగా చేస్తామని వివరించారు. వారంలో ఏదైనా ఒకరోజు ఈ కార్యక్రమం క్రమం తప్పకుండా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీం సభ్యులు ప్రత్తిపాటి సాయి కుమార్, మహేష్, వివేక్, సయ్యద్ అస్లాబ్, షేక్ సత్తార్, కోలూరి మౌలి, ఎన్ ప్రభు, కిరణ్, తటవర్తి సూర్య, రాజా, సోము, తేజేష్, వినయ్, విరాట్, తరుణ్, నవీన్, వెంకటేష్ గోకుల్, జాడ్సన్, పోతురాజు పాల్గొన్నారు.

# నివాస స్థలం కోసం బికేఎంయు పోరుబాటకు పిలుపు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో ఇల్లు లేని పేదలకు నివాస స్థలాలు ఇచ్చి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెల్దీ భాగ్య శ్రీధర్. బాపట్ల పట్టణం శృంగారపురం సిపిఐ జిల్లా కార్యాలయం నందు బికేఎంయు, సిపిఐ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ నేటి నుండి అనగా ది.2-1-2025 వ తేదీ నుంచి ది.9-1-2025 వ తేదీ వరకు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని,జగనన్న నివేశనా స్థలాల లబ్ధిదారులకు పట్టణాల్లో సెంటు కు బదులుగా 2 సెంట్లు ,గ్రామాల్లో ఇచ్చిన సెంటున్నరకు బదులుగా 3 సెంట్లు స్థలాలు కేటాయించి, గృహ నిర్మాణాలకు ఒక్కో గృహానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలని కోరుతూ దరఖాస్తులు పూర్తి చేయించి సచివాలయాల్లో ఇవ్వాలని, జనవరి 10 వ తేదీన రాష్ట్ర వ్యాపితంగా మండల తహశీల్దారు కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి తహసీల్దారులకు అర్జీలు సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం , సిపిఐ రాష్ట్ర సమితులు పిలుపు ను ఇచ్చాయి. బి కే యం యు, సిపిఐ రాష్ట్ర సమితుల పిలుపుమేరకు జిల్లాలో ఇళ్ళ స్థలాలు కోరుతూ సచివాలయాల్లో దరఖాస్తులు పెట్టించి ది.10-1-2025 న మండల తహశీల్దారు కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.వ్యవసాయ కార్మిక సంఘ బాధ్యులు మీ మండలాలలో సిపిఐ బాధ్యులను కలుపుకొని ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తులు లబ్ధిదారులతో పెట్టించుటకు ప్రయత్నించాలని కోరారు.

# నాగేళ్లముడుపులో 'పొలం పిలుస్తుంది'



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగేళ్ళముడుపు, ఫతేపురం గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏవో టి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సన్నజీవలా పెంపకదారులకు సన్నజీవలలో సీతాకాలంలో వచ్చు వ్యాధులు, వాటి నివారణ చర్యలు మరియు యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. ఆరోగ్యం బాగలేని జీవాలని గుర్తించి వాటికి చికిత్స చెయ్యడం జరిగింది. 21వ పశుగణనలో నమోదు చేసుకోవలసిందిగా తెలియజేయడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించిన రైతులు తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకుంటేనే భీమా వర్తిస్తుందన్నారు. ఈ-పంట అయిన రైతులందరూ రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈ కేవైసీ చేయించుకొనవలెను. అలానే పీఎం కిసాన్ పథకానికి ఫిబ్రవరి నెలలో విడుదలగు 19వ విడతకు సంబంధించిన ఈ కేవైసీ చేయించుకొనకుండా మిగిలిన రైతులు వెంటనే చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సహాయక సిబ్బంది దేవేంద్ర గౌడ్, వెంకటసుబ్బమ్మ, త్రినాధ్, పుణ్యవతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రశంసల జల్లు కురిపించిన సీసీఎల్ఏ డిప్యూటీ కమిషనర్ జి.జయలక్ష్మి

బాపట్ల, మేజర్‌న్యూస్: రెవిన్యూ సదస్సులు, రీ సర్వేలలో నమోదయ్యే అర్జీల పరిష్కారంలో బాపట్ల జిల్లా భేష్ అని సి సి ఎల్ ఏ డిప్యూటీ కమిషనర్ జయలక్ష్మి ప్రశంసించారు. రెవెన్యూ సదస్సులు, భూముల రీ సర్వేపై సి సి ఎల్ నుంచి మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. రెవెన్యూ సదస్సులు, రీ సర్వేలలో బాపట్ల జిల్లా అధికారులు బాగా పనిచేస్తున్నారని జయలక్ష్మి కితాభిచ్చారు. జిల్లాలో ఇప్పటివరకు 4,961 అర్జీలు నమోదు కాగా 98% పరిష్కరించడంపై జిల్లా కలెక్టర్, జిల్లా సంయుక్త కలెక్టర్ లను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. సదస్సులు ముగిసే వరకు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆమె సూచించారు. రెవెన్యూ సదస్సులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న భూముల సమస్యలను పరిష్కరించడమే రెవిన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమన్నారు. భూ సమస్యల పరిష్కారంలో ప్రజల సంతృప్తి స్థాయి మరింత మెరుగ్గా ఉండేలా తహసిల్దార్లు పని చేయాలన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి భూములను తొలగించిన సంబంధిత దస్త్రాలను పునః పరిశీలించాలన్నారు. జనవరి మొదటి వారంలోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సరిహద్దు రాళ్లపై బొమ్మలను తొలగించే ప్రక్రియ బాపట్ల జిల్లాలో 64% పూర్తి చేయడం అభినందనీయమని రీ సర్వే అదనపు ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. బాపట్ల జిల్లాలో శరవేగంగా ఈ ప్రక్రియ జరగడం అభినందనీయమన్నారు. ఇదే మాదిరిగా అన్ని జిల్లాల్లోనూ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. రీ సర్వేపై క్షేత్రస్థాయిలో పనిచేసే రెవిన్యూ సిబ్బందికి ప్రత్యేక శిక్షణలు ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. బాపట్ల జిల్లాలో నాణ్యత ప్రమాణాలతో పరి ష్కార ప్రక్రియ జరుగుతుందని అభినందించారు.ఈ సమావే శంలో జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బిఎఫ్ఏ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుశిక్షణ ప్రారంభం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ కుట్టు శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని ,మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభ్యర్థి సాధించాలని బి ఎఫ్ ఏ కార్యవర్గ సభ్యులు బొలిశెట్టి శ్రీనివాసరావు అన్నారు.మండల కేంద్రం భట్టిప్రోలు లోని యూనియన్ బ్యాంక్ సమీపంలో బి ఎఫ్ ఏ ఆధ్వర్యంలో గురువారం కుట్టు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని విశ్రాంత ఉపాధ్యాయులు అబ్బరాజు సాంబశివరావు ప్రారంభించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడు నెలల పాటు మహిళలలకు ఈ శిక్షణా తరగతులు వుంటాయని, అలాగే ప్రతీ మూడు నెలలకు ఒక బ్యాచ్ కి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.బ్యాచ్ కి 10 మంది చొప్పున ఉత్సాహం ఉన్న మహిళలకు ఇవ్వాలని బి ఎఫ్ ఏ సూచనల మేరకు కార్యక్రమం చేస్తున్నట్లు చెప్పారు.ఇప్పటికే బి ఎఫ్ ఏ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టి విజయవంతం చేసిందని,దీనికి సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కు చెందిన బొలిశెట్టి గురురాజ్ కుమార్ రూ 10 వేలు ఆర్థిక సాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు వంగర బాబూజీ, ట్రైనర్ బొడ్డు నాగమణి,మహిళలు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలు ఆర్పి పై ఆరోపణలు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం బావపురి కాలని లో 24 వ వార్డు బావపూరి మహిళా పొదుపు సంఘం లో ఆర్పి చేతి వాటం ప్రదర్శించిందన్న అనుమానంతో అడిగినందుకు బెదిరిస్తుందని. ఎస్పీ నీ ఆశ్రయించిన న్యాయం జరగలేదని వాపోయారు బాధితులు.7 లక్షలు ఇపించి 3.5 లక్ష వస్సుల్లు చేసుకున్నట్టు ఆరోపణలు చేశారు. వాళ్ల చేత నెల నెల కట్టిచ్చి మిగితా మోత్తం మీరే కట్టలంటూ ఆదేశాలు. రెక్కాడితే డొక్కాడని పరిస్థితుల్లో పాసి పనులు చేసుకుంటూ జీవిస్తూ డ్వాక్రా లోన్లు కట్టిన కట్టలేదని బుకాయిస్తుందని తెలిపారు. ఆర్పీ అంటే డ్వాక్రా సంఘాలకు సాయం చేసేందుకు నియమిస్తే నిరక్షరాసులుని చేసి మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆఖరికి పొదుపు కూడా మోతం స్వాహా చేసిందని వాపోయారు. ఒక సభ్యురాలు అకౌంట్లో గత ప్రభుత్వంలో పడిన అమ్మో ఒడి డబ్బులను ఫ్రీజ్ చేసినట్టు బ్యాంకు వారు చెప్పారని వాపోయారు. ఇంకో సభ్యురాలి జగనన్న కాలనీలో ఖాళీ స్థలాన్ని వేరే వారికి విక్రయించి తక్కువ మొత్తం చేతిలో పెట్టి కొంత మొత్తం మింగేసిందని అంటున్నారు. బంగారం తాకట్టు పెట్టి కొంత మొత్తాన్ని కట్టామని అవి కూడా కట్టలేదన్నట్టుగా చూపిస్తున్నారని ఇప్పుడు ఆ బంగారం వేలానికి వచ్చిందని ఏమి చేయాలో తెలియని దిక్కు తోచని స్థితిలో ఉన్నామంటున్నారు సభ్యులు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

## భూ సమస్యలను పరిష్కరించుకోవాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రెవెన్యూ సదస్సుల్లో అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కారం కోసం రైతులు అర్జీలు అందించాలని తహశీల్దార్ ఎమ్ శ్రీనివాసరావు అన్నారు.మండలం లోని పల్లెకోన గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద గురువారం రెవిన్యూ సదస్సు జరిగింది.ఈ సదస్సులో పాల్గొన్న తహశీల్దార్ శ్రీనివాసరావు ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించేందుకు ఈ సదస్సులు గ్రామాల్లో ఏర్పాటు చేసిందని,సదస్సులో ఇచ్చే అర్జీని అధికారులు పరిశీలించి తగు పరిష్కారం చూపుటకు అవకాశం ఉందని,రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలువురు రైతులు అధికారులకు అర్జీలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ తన్నీరు లీల ఆనంద ఫణికుమార్,దేవాదాయ శాఖ అధికారులు,వీఆర్వో అంబటి ప్రసాదు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పచ్చవలో రెవెన్యూ సదస్సులు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: భూ సమస్యల పరిష్కారం మార్గం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు ద్వారా భూ సమస్య పరిష్కారం అవుతాయని మండల తాసిల్దార్ బి.జనార్ధన్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పచ్చవ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. వీలైనంత త్వరలో వచ్చిన ప్రతి అర్జీని పరిష్కార మార్గాలను చేపడతామని ఆయన తెలిపారు. ఈ సదస్సులో మండల ప్రత్యేక అధికారి భాస్కర్, మండల సర్వేరు వై.బాబురావు పాల్గొన్నారు.



## అర్ధబ్ల్యూస్ అధికారులు అందించలేకపోవటం బాధాకరం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం సెగ్మెంట్ లోని కొత్త నందాయా పాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ అట్ల వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. సచివాలయంలో ప్రస్తుత ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సేవలు గురించి గ్రామ స్తులకు ఎంపీటీసీ తాండ్ర సెక్రటరీ ఆట్ల మురళీరెడ్డిలు వివరించారు. కొత్త నందాయ పాలెంలో జరిగిన జలజీ వన్ మిషన్ పనులకు సంబంధించిన సమగ్ర సమాచారం అందించని అర్ధబ్ల్యూస్ అధికారుల పై ఎంపీటీసీ తాండ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబా నికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా సచివాలయం సిబ్బంది పని చేయాలని ఎంపీటీసీ తాండ్ర సూచించారు. అదేవి ధంగా గ్రామస్తులు కూడా పంచాయతీ అధికారుల కు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అట్ల అయ్యప్పరెడ్డి, సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధనుర్మాస జయంతి ఉత్సవాలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ధనుర్మాస జయంతి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున 5 గంటలకు ఓంకారం సుప్రభాతం, నిర్వహించారు. నగర సంకీర్తనను శ్రీసత్య సాయి భజన మండలి కన్వీనర్ మానేపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగింది. మంగళ ప్రథమగు సాయినాథునికి సుగంధ ద్రవ్యాలతో మంగళ స్నానం, కాగడ హారతి నిర్వహించారు.ఉత్సవాల ప్రారంభ సందర్భంగా శ్రీసాయి జ్యోతి ప్రజ్వలనను సబ్ పోస్ట్ మాస్టర్ రాచపూడి చంద్రశేఖర్ నిర్వహించారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం కార్యదర్శి అన్నవరపు వెంకట సుబ్బారావు పతాకావిష్కరణ గావించారు. అనంతరం జరిగిన స్వామి వారి పూజలో కొమ్మినేని నాగభూషణం ధనలక్ష్మి,బూర్లే విజయ్ కుమార్-రోజా రాణి దంపతులు పాల్గొన్నారు.రాత్రి 7 గంటలకు శ్రీ బాలా త్రిపుర సుందరి మహిళా సమాజం ఆర్గనైజర్ అల్లం వెంకటేశ్వరరావు శ్రీ షిరిడి సాయిబాబా జీవిత చరిత్రను వివరించారు.ఈ కార్యక్రమాలను దేవస్థానం కమిటీ అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు,కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## పాఠశాల యాజమాన్య కమిటీ ఏర్పాటుపై శిక్షణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలో కేంద్రమైన జరుగుమల్లి జిల్లా పైషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఒకరోజు శిక్షణా కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారులు బి.నాగేంద్ర వదన్ డోలా శ్రీనివాసులు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంకు మండలంలోని అన్ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్ పాల్గొనడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఈ శిక్షణలో ఎంఈఓ మాట్లాడుతూ బాలుల హక్కుల పరిరక్షణ పాఠశాల యాజమాన్ కమిటీ సమావేశాలు నిర్వహణ విధివిధానాల గురించి ఈ శిక్షణలో వివరించడం జరిగింది అన్నారు. పాఠశాల అభివృద్ధి ప్రణాళిక పాఠశాల సామాజిక తనిఖీ పాఠశాల అభివృద్ధికి ప్రజలు భాగ్యస్థానం గురించి డోల శ్రీనివాసులు వివరించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి శిక్షణ పొందినటువంటి ఉపాధ్యాయులు సురేంద్రబాబు, జాజుల శ్రీనివాసులు, ముప్పురి నాగేశ్వరరావు శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు.

# సమస్యలు పరిష్కారం కోసమే సమావేశాలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సమస్యల పరిష్కారం కోసమే సమావేశాలు నిర్వహిస్తున్నట్టు మండల పరిషత్ అధ్యక్షురాలు బెల్లం నిర్మల సత్యనారాయణ పేర్కొన్నారు. తొలుత నూతన సంవత్సర శుభాకాంక్షలు మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ మండల స్థాయి అధికారులకు శుభాకాంక్షలు తెలియపరిచారు. ఆ తరువాత సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖ అధికారులు గ్రామాల్లో సమస్యలు ప్రభుత్వం నుంచి వస్తున్న సబ్సిడీ రాయితీలు గురించి వివరించడం జరిగింది అన్నారు. మండలంలో జరుగుతున్న పనులు గురించి అధికారులు వివరించడం జరిగిందన్నారు. అందులో భాగంగా పంచాయతీరాజ్ ఏఈ మండలంలో పల్లె పండుగ సందర్భంగా సైడ్ కాలువలు సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులు చేపట్టినట్టు ఆయన సందర్భంగా తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం నుంచి వస్తున్న పౌష్టిక ఆహారం బాలింతలు, గర్భిణీ స్త్రీలకి అందిస్తున్నట్టు టంగుటూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి కే.మల్లేశ్వరి పేర్కొన్నారు. మహాత్మ జాతీయ ఉపాధి హామీ పనులు అన్ని గ్రామాల్లో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. స్వయం సహాయక సభ్యుల ద్వారా బ్యాంకులో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తూ బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి యాజమాన్య కమిటీలు కృషి చేయాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పాఠశాలల అభివృద్ధికి యజమాన్య కమిటీలు ఉపాధ్యాయులు సమన్వయంగా కృషిచేయాలని కనిగిరి డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం సి.ఎస్.పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పియంసి కమిటీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్ డిఓ మాట్లాడుతూ పాఠశాలల్లో పిల్లల నమోదు హాజరు, పాఠశాల నిర్వాహణ నిధుల వినియోగం, మధ్యాహ్నభోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థిమిత్ర కిట్లు పంపిణీ తదితర కార్యక్రమాలను పియంసి చైర్మన్లు, సభ్యులు పర్యవేక్షించాలని పాఠశాల అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్నారు. తహశీల్దార్ మంజునాథరెడ్డి మాట్లాడుతూ మనబడి మనభవిష్యత్ ద్వారా పాఠశాల అభివృద్ధిలో పియంసి భాగస్వాములు కావాలని అదేవిధంగా బాలల హక్కుల పరిరక్షణ లింగవివక్ష నిర్మూలనకు కృషిచేయాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చి అధిక నిధులు మంజూరు చేస్తున్నట్లు పియంసి కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు సమన్వయంగా ప్రభుత్వలక్ష్యానికి అనుగుణంగా అభివృద్ధి చేయాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ డిఓ శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ మంజునాథరెడ్డి, ఎంఇఓలు జె.ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి, శిక్షణ రిసోర్స్ పర్సన్లు పి.మాలకొండయ్య, రామకృష్ణ, కె.చెన్నయ్య, పియంసి చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ విధులకు సహకరించండి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ ద్వారా మండలంలో నిర్వహిస్తున్న వివిధ సర్వేలకు సచివాలయ సిబ్బంది అందరూ సహకరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వి.జ్యోతి మండల స్థాయి అధికారులను కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామ కార్యదర్శులకు, మండల స్థాయి అధికారులకు కోఆర్డినేషన్ మీటింగ్‌ను నిర్వహించారు. గ్రామ సచివాలయాల్లో ఉన్న సిబ్బంది మొత్తం వివిధ కారణాలు చెబుతూ సెలవులు తీసుకుంటున్నారని, దీనివలన సర్వేలను నిర్వహించటం కష్టతరంగా మారిందని అన్నారు. పెన్షన్ల పంపిణీ సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ సిబ్బందికి సెలవులు ఇవ్వద్దని ఆమె అధికారులను కోరారు.సచివా లయ కార్యదర్శులు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆమె కార్యదర్శులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు తమ, తమ సిబ్బందికి సెలవు మంజూరు చేసే క్రమంలో కార్యదర్శుల సంతకం ఉంటేనే సెలవు ఇవ్వాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో ఏవో కె.రమేష్ బాబు, ఈవోపీఆర్డి రఘుబాబు, పంచా యతీరాజ్ ఏఈ రవికుమార్, ఎస్ఐ బి.శివరామయ్య, డిప్యూ టీ తహసిల్దార్ బి.అజయ్ కుమార్ రెడ్డి, ట్రాన్స్కో ఏఈ చెన్నారెడ్డి, సిహెచ్ఓ రజిత కుమారి, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేస్‌లో యోగా, మెడిటేషన్‌పై అవగాహన సదస్సు



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులకు యోగా, మెడిటేషన్‌పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా యం.బాలకృష్ణ హాజరైనారు. వారు విద్యార్థిని విద్యార్థులకు యోగా, మెడిటేషన్ చేయుట వలన కలిగే ఉపయోగాల గురించి తెలియజేశారు. ప్రతి రోజు యోగా చేయుట వలన ఏకగ్రతను పొందవచ్చునని చెప్పారు. ప్రతి మనిషి చేసేటువంటి పనిలో ఏకగ్రత అవసరం అవుతుందని చేసే పని ఏకగ్రత్తతో చేయుట వలన ఆ పని విజయవంతం అవుతుంది అని చెప్పారు. యోగ చేయటం వల్ల మనిషి శరీరకంగా, మానసికంగా చాలా దృఢంగా ఉంటారు శరీరంలో రక్త ప్రసారణ చాలా బాగా ఉంటుంది. దీని వలన ఎటువంటి దీర్ఘ కాలిక వ్యాధులను అరికట్టవచ్చునని మనలో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ యోగా అండ్ మెడిటేషన్ వలన శరీరకంగా యోగ ఆసనాలు చేయటం వలన శరీరంలో ఫెక్సీబిలిటీని పెంపొందించుకోవచ్చు మానసికంగా ఎటువంటి ఒత్తిడినైనా తట్టుకోవచ్చునని మనిషి లైఫ్ స్టైల్‌ని మార్చుకోవడానికి ఎంతో తోడ్పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ డాక్టర్ ఎం.శ్రీధర్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జి.కోటిరెడ్డి, పేస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివికె మూర్తి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, డీన్ ఆఫ్ ప్లేస్మెంట్ రూపాకేష్, విభాగాతిపతి బి.సుజాత, కోఆర్డినేటర్ బి.అయ్యప్ప జ్యోతి, అధ్యాపక సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో 'టీవీ నరసింహారావు' సంతాప సభ

అద్దంకి, మేజర్‌న్యూస్: యుటిఎఫ్ అద్దంకి మండల శాఖ ఆధ్వర్యంలో టీవీ నరసింహారావు సంతాప సభా కార్యక్రమం గురువారం సాయంత్రం జరిగింది. పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి అద్దంకి మండల శాఖ గౌరవాధ్యక్షులు వినుకొండ సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జడ వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అడుగు శ్రీనివాస్ రావు, జె వి వి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు హాజరైనారు. ఈ కార్యక్రమములో జగన్నాథం బాబూరావు, సోమేపల్లి హనుమంతరావు, అద్దంకి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇట్టా రామారావు, బేతాళ పూర్ణ చంద్ర రావు, కోశాధికారి దామ రామాంజనేయులు, పంగులూరు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'పొలం పిలుస్తుంది'



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వేముల, వేముల బండ గ్రామాలలో గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమంను నిర్వహించారు. అందులో భాగంగా వరి పంట పొలాలను పరిశీలించి తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలు గురుంచి తెలియచేశారు. ఎ.డి.ఎ బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం పంట కోత జరిగినటువంటి ధాన్యం 17 శాతం తేమ ఉండేలా అరబెట్టుకోవాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కేంద్రాలలో అమ్ముకోవాలని కోరారు. గ్రేడ్ 1 రకం క్వింటాకు 2320 కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఓ ఫరూక్, గ్రామ సర్పంచ్ గజ్జెల ఆదెమ్మ, సుబ్బారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఎంపిడివో జ్యోతిని కలిసిన వైద్య సిబ్బంది



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల వైద్య శాఖ సిబ్బంది ఎం.పీ.డీ.వో వి.జ్యోతిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ప్రధాని మృతి చెందడాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం వారం రోజులు సంతాప దినాలు ప్రకటించింది. జనవరి ఒకటో తేదీ నూతన సంవత్సర వేడుకలను నిర్వహించలేకపోయారు. ఈ క్రమంలో మద్దిపాడు పీహెచ్‌సి సిబ్బంది గురువారం ఎంపీడీవో వి.జ్యోతిని ఆమె కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సి.హెచ్.ఓ రజిత కుమారి, సూపర్వైజర్ బాలకోటయ్య, నాగరాజి, సీతమ్మ, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (ఆటోనమస్), ఒంగోలు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి, కళాశాల అధ్యాపక బృంద సభ్యులు డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి (రసాయన శాస్త్రం), పి. యామిని అమ్మాజీ (తెలుగు), ఎం.శ్రీనివాసులు (లైబ్రేరియన్), కె.వెంకటేశ్వర నాయక్ (రాజకీయ శాస్త్రం), సి.హెచ్. వెంకటేశ్వర్లు (చరిత్ర), జె.ఎన్.సురేష్ కుమార్, ఎం.హేమతో కలిసి ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తిని వారి ఛాంబర్‌లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి, ఉపకులపతికి పుష్పగుచ్ఛం అందజేసి, విశ్వవిద్యాలయ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మానవత సంస్థకు ఫ్రీజర్ బాక్స్ అందజేత



దర్శి, మేజర్‌న్యూస్: మానవత సంస్థకు బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను పసుపులేటి వెంకటనారాయణ దర్శి తహసీల్దార్ శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా అందచేశారు. అనంతరం దాత తండ్రి నాసరయ్యని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిటి వెంకట్, ఎఎస్ఐలు శ్రీనివాసరెడ్డి, రాంబాబు, లయన్స్ క్లబ్ నుండి సాగర్ రెడ్డి హాజరైనారు. మానవత సంస్థ చైర్మన్ దేవత వరప్రసాద్, వైస్ చైర్మన్ వాకా జనార్ధన్ రెడ్డి, కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, సెక్రటరీ ఎ.గణేష్, ట్రెజరర్ వేణు, సంస్థ డైరెక్టర్లు, అడ్వైజర్లు ఖాదర్ మస్తాన్, రాఘవులు, సుశీల, మోషే, సిహెచ్ బసవయ్య, వీఆర్వో మురళి పోలీస్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధిపై శిక్షణా శిబిరం

పంగులూరు , మేజర్ న్యూస్: పాఠశాలల అభివృద్ధిలో యాజమాన్య కమిటీ సభ్యుల పాత్ర కీలకమైనదని మండల విద్యాశాఖాధికారులు. కే నాగభూషణం, జి.వీరాంజనేయులు అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో మండలం లోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో. పాఠశాలల అభివృద్ధిలో యాజమాన్య కమిటీ సభ్యుల పాత్ర గురించి వివరించడం జరిగింది. మండల స్థాయిలో శిక్షణ తీసుకున్న ప్రధానోపాధ్యాయుడు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ వారి వారి పాఠశాల లో జనవరి 3 నుండి ఆరులోపు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని ఎంఈఓ 2 వీరాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా మండల విద్యాశాఖ అధికారులు కే నాగభూషణం ,జి వీరాంజనేయులు, రిసోర్స్ పర్సన్లుగా శ్రీధర్ బాబు, జే శేషగిరి, యు. రత్తయ్య వ్యవహరించారు.

## రెండు హత్యలతో భయభ్రాంతులకు గురైన ప్రజలు



నగరం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో రెండు హత్యలకు గురైన ఉదంతం బయటపడటంతో ఈ ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. గురువారం నగరం-బాపట్ల ఆర్ అండ్ బి రహదారిలో ఈదుపల్లిలోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూలు ఎదురు సుమారు 60 సంవత్సరాలు వయసు గల ఒక మగ శవాన్ని కనుగొన్నట్లు స్థానిక ఎస్ఐ భార్గవ్ తెలిపారు. సుమారు కొన్ని రోజుల క్రితం మృతుడిని మట్టిలో పూడ్చిపెట్టినందున మృత దేహాన్ని గుర్తించలేని స్థితిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. కాగా, బుధవారం రాత్రి మండల పరిధిలోని చినమట్లపూడి శివారు చిలకమ్మవారిపాలెం గ్రామానికి చెందిన నాగరాజు (43) చినమట్లపూడి మెయిన్ సెంటర్లో వుండగా చినమట్లపూడిలో షాపు నిర్వహిస్తున్న వ్యక్తి నాగరాజు మెడపై బలంగా కత్తితో నరికగా తీవ్ర గాయాలైన నాగరాజు అక్కడి కక్కడే మృతి చెందాడు. ఈ మేరకు స్థానిక ఎస్ఐ భార్గవ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అయ్యప్ప స్వాములు పూజలో బీజేపీ నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: అయ్యప్ప స్వామి దీక్ష 41 రోజులు పూర్తి చేసుకొని స్వామి దర్శనార్థం శబరిమల వెళుతున్న లకుమారపు శ్రీనివాసులు రాజుపాలెంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అవిసెట్టి ఉదయ్ శంకర్, ఒంగోలు పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ పాల్గొని అయ్యప్ప స్వాముల ఆశీస్సులు పొందడం జరిగింది.



## ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు ముఠా కార్మికులకి సమగ్ర చట్టం అమలు చేయాలి



వెలిగండ, మేజర్‌న్యూస్: ట్రాన్స్‌పోర్ట్ ముఠా కార్మికులకి సమగ్ర చట్టం అమలు చేయాలని గురువారం వెలిగండ్ల మండల కేంద్రంలో ముఠా వర్కర్స్ సమావేశం దేవరకొండ రవికుమార్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో మండల సిఐటి యుకార్యదర్శి రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులైన ట్రాన్స్‌పోర్ట్ కార్మికులజీవితాల్లో మార్పు రావాలని, కేరళ తరహాలో ఏపీలో కూడా ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కేంద్రంలోనూ పదివేల కోట్లు, రాష్ట్రంలో 5000 కోట్లు ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు ఖర్చు చేపట్టాలని, రాష్ట్రములో 40 లక్షల మంది ఇతర ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పనిచేస్తున్నారని, ట్రాన్స్‌పోర్ట్ రంగంలో సరుకులు దించటం ఎత్తటం వలన కార్మికుల ఆరోగ్యాలు చినించుతున్నాయని, ప్రభుత్వం జోక్యం చేసుకొని సమగ్ర చట్టం అమలు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పని ప్రదేశాల్లో చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, పని భద్రత కల్పించాలని, ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులు సోము కృష్ణారెడ్డి, కార్యదర్శి దేవరకొండ రవికుమార్, కోశాధికారి బొప్పరాజు మురళి, కమిటీ సభ్యులు కారంపూడి వెంకటస్వామి, కే.పీర్ సాహెబ్, కారంపూడి లక్ష్మయ్య, రాయల నరసింహారావు, కాకర్ల సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ స్ఫూర్తితో పంచాయతీరాజ్ అభివృద్ధిలో పురోగతి

బాపట్ల మేజర్‌న్యూస్: దేశ ప్రజాస్వామిక మనుగడ పంచాయతీరాజ్ వ్యవస్థ పనితీరుపై ఆధారపడి ఉంటుందనే దిశగా గ్రామాల అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి ,పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పాటుపడుతున్నారని దీనికి నిదర్శనమే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ లో రెండో స్థానానికి చేరుకోవడమని బాపట్ల జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ పేర్కొన్నారు. నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్‌తో చరవాణి ద్వారా వారి సందేశాన్ని తెలిపారు. ఈ సందర్భంగా నామన మాట్లాడుతూ రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ గత ప్రభుత్వ హయాంలో 24 వ స్థానంలో ఉండగా నేడు రెండో స్థానానికి చేరుకొందని అన్నారు.

: నామన వెంకట శివన్నారాయణ



ఈ కార్యక్రమం కింద వార్షిక ప్రణాళిక కు మన రాష్ట్రానికి గాను రూ. 215.8 కోట్ల బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని అన్నారు. ఈ పథకం కింద 2021 సంవత్సరానికి గాను నిధులు విడుదల కాలేదని ఆ నిధులను విడుదల చేయాలంటూ కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ని పవన్ కళ్యాణ్ కలిసి కోరడం జరిగిందన్నారు. ఈ ఏడాదిలో రూ. 41.71 కోట్లు విడుదల కాగా అందు రూ.32.62కోట్లు అభివృద్ధి పనులకు వ్యయం చేయడం జరిగిందని నామన తెలిపారు.

## బిజెపి మండల బూత్ కమిటీలు నియామకం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: యర్రగొండ పాలెం అసెంబ్లీ త్రిపురాంతకం మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్ష ఎన్నిక సమావేశం నల్లబోతుల వీరాంజనేయులు అధ్య క్షతన జరిగింది. ఇందులో మండల రిటర్నింగ్ ఆఫీసర్ మారం రెడ్డి ప్రతాపరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రు పిచ్చయ్య నియోజకవర్గం జిల్లా ఉపాధ్యక్షులు యోగేశ్వర్ పాల్గొన్నారు. ఇది ఈ ఎన్నిక సమావేశంలో మండల బిజెపి నాయ కులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు అందరూ కలిసి మండల బిజెపి అధ్యక్షులుగా సముద్రాల మల్లికార్జున రావుని, మండల ఉపాధ్యక్షులుగా పాతకోటి రాజేశ్వరరావుని, ప్రధాన కార్యదర్శిగా దగ్గుల నాసర్ రెడ్డిని ఎన్ను కోవడం జరిగింది.

ఈ ఎన్నిక జరిగిన వెంటనే త్రిపురాంతకం బిజెపి మండల అధ్యక్షులుగా ఎన్నికైన సముద్రాల మల్లికార్జున రావుని, మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పాతకోటి రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా దగ్గుల నాసర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రు పిచ్చయ్య, ఎర్రగొండపాలెం నియోజకవర్గ కో కన్వీనర్ బందేల నర్సయ్య, బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది.

## సెయింట్ ఆన్స్‌లో వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, టెక్నాలజి నందు గురువారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సుకు డాక్టర్ ఎస్.కుమార స్వామి, ప్రొఫెసర్ అండ్ డీన్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం, వి.వి.ఐ.టి, గుంటూరు ముఖ్య అతిధిగా పాల్గొని విద్యా ర్థులకు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ పై సివిల్ ఇంజనీరింగ్ విభాగ విద్యార్థులకు సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరు అనుకున్నది సాధించాలంటే భాధ్యతతో తమ విధులను నిర్వహించాలని తెలిపారు. బాధ్యత అనేది స్వతహాగా రావాలని, ఎవరైనా తెలియజేస్తే వచ్చేది కాదన్నారు. తమ మనస్సును లక్ష్యంపై ఎలా దృష్టి పెట్టాలో అలవరచుకోవాలన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగ విద్యార్థులు ఎఐ ఆధారిత కోర్సులైన ఒపెన్ స్పేస్, ఫీల్డ్ వైర్, ఎవిరా ఇన్‌సైట్, సివిల్స్, బిల్డ్ ఎఐ, ఆల్‌సైట్ ఎఐ వంటి ఆధునిక కోర్సులను అభ్యసించినట్లైతే ఉన్నత ఉద్యోగ అవకాశాలను పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి.కిరణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.